తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

జూలై -2023

వెల: ₹20



శ్రీ తోరహతుల వెంకటరత్నం, శ్రీమతి వనజాక్షమ్మ
దంపతుల స్మారక పురస్కారం
&
శ్రీ తోరహతుల నాగేశ్వరరావు స్మారక పురస్కారం
కార్టూన్ ఫలితాలు

బాపు పురస్కారం కార్టూన్ పోటీలు ✦ పరువు 'ఉందామా'? పరువు 'కొందామా'? కార్టూన్ పోటీ

# KNR PROPERTIES

BUY / SELL / LEASE



Ramakrishna Reddy

Contact:
**80000 45500**

**Address**
890, Hitech City,
Hyderabad- 500 081, Telangana
email: knrproperties54@gmail.com

- కమర్షియల్ బిల్డింగ్స్
- అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్
- ఇండిపెండెంట్ హౌసెస్
- ప్లాట్స్ & ల్యాండ్స్
- విల్లాస్
- ఆఫీస్ స్పేస్



BANK LOAN AVAILABLE

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

జూలై-2023

21వ సంవత్సరం

229 వ సంచిక

జీ'వనం'లో నవ్వు
నవ వసంతం

*Publisher& Editor-*
*Ramu. P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
Ramprasad
Bachi
S.V.Ramana
K.B.N.College

*Creative Team*
Dr. K.Ramakrishna
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Gandhi
GopalKrishna
Sangram
Krishna
Bomman
Venkat
Dayakar



ముఖచిత్రం: ఆశికారంగనాథ్

సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు


| | | |
|---|---|---|
| వేషము మార్చెనూ... | -కొత్తపల్లి ఉదయబాబు | -18 |
| అపస్మారక కథల పోటీ | -గంగాధర్ వడ్లమన్నాటి | -22 |
| అనుభవ శూన్యుడు | -ప్రతాప వెంకట సుబ్బారాయుడు | -28 |
| భైరవ ప్రహసనం | -వీరేశ్వరరావు మూల | -32 |
| వంటమనిషి | -కట్టా రాంబాబు | -36 |
| నేనెరుగ... నేనెరుగ! | -సూర్య గంద్రకోట,-38 | |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -7 |
| తెలుగా మజాకా?! | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -10 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -12 |
| తర్మారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -43 |


## స్పెషల్స్


| | | |
|---|---|---|
| మిత్రం | -బొమ్మన్ | -8 |
| కీ॥శే॥ తోరహతుల వెంకటరత్నం, శ్రీమతి వనజాక్షమ్మ స్మారక పురస్కారం కార్టూన్ పోటీ ఫలితాలు | | 14 |
| కీ॥శే తోరహతుల నాగేశ్వరరావు స్మారక పురస్కారం కార్టూన్ పోటీ ఫలితాలు | | 16 |
| అనుమతి | -దయాకర్ | -25 |


## సీరియల్


| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | -కండ్లకుంట శరత్‌చంద్ర | -46 |


## కార్టూన్ శీర్షికలు


| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -20 |
| చేపా చేపా నవ్వించమ్మా | -మల్లాది వెంకటకృష్ణమూర్తి | -13 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -24 |
| నవ్వే ఆనందం | -గోపాలకృష్ణ | -34 |
| డబుల్ ధమాకా | -లేపాక్షి | -35 |
| కోర్టూన్లు | -బాచి | -30 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -40 |
| భలే బాస్ | -బొమ్మన్ | -41 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -44 |
| కార్టూన్ బరస్ట్ | -వడ్డేపల్లి వెంకటేష్ | -48 |
| హాస్యబ్రహ్మలు | -అంతోటి ప్రభాకర్ | -49 |














### ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- బాచి
- లేపాక్షి
- గాంధీ
- గోపాలకృష్ణ
- కృష్ణ
- దయాకర్
- నాగిశెట్టి
- ప్రసిద్ధ
- రామ్‌శేషు
- శర్మ
- బన్ను
- తోపల్లి ఆనంద్
- వడ్డేపల్లి వెంకటేష్
- టి.ఆర్.బాబు
- సునీల్
- బొమ్మన్
- భాను
- డి.శంకర్
- సురేంద్ర
- శ్రీకర్
- చక్రవర్తి
- పైడి శ్రీనివాస్
- రోహిణీకుమార్
- శంబంగి
- ఎన్.ధీరజ
- ఎమ్.ఎ.రవూఫ్
- శేఖర్‌బాబు
- భాగీ
- ఎస్.ఎన్.వెంటపల్లి
- పద్మ
- జెఎన్నెమ్
- శాబ
- ప్రసాద్‌కాజ
- గిరి
- టి.భాస్కర్
- గౌతమ్
- శ్రీ
- కన్నాజి
- సునీల
- శ్రీఅక్కెర
- సుధాకర్
- శేఖర్
- క్రిప్
- సీతారామ్
- రంగాచారి
- వందనశ్రీనివాస్

## హాయ్...సానందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు  సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు!**


Experience is the best master... ఇది ఓ ఆంగ్ల సామెత! మన ముందుతరం వారి అనుభవాలు మనకి చాలా విషయాల్లో మార్గదర్శకం అవుతాయనేది సత్యం. అయితే సమస్యల్లా పెద్దవాళ్ళను మనం అడగం... వాళ్ళేమో అడగకుండా చెప్పటం ఏమిటని చెప్పరు. పొరపాట్లు, తప్పులూ చేసుకుపోతుంటాం. అందరికీ అన్ని విషయాలు తెలియవు. తెలిసిన వాళ్ళను అడిగి తెలుసుకోవటం తప్పు కాదు! ఏ పనులకు పర్యవసానం ఎలా ఉంటుందనేది అనుభవంతో తెలుసుకున్న వారి సూచనలు మనకెంతో దోహదపడతాయి.

ఉదాహరణకి ఒక ఆఫీసులో కొత్తగా చేరిన ఆఫీసర్ కంటే ఒక సీనియర్ క్లర్క్ గొప్పగా పనులు చేయగలడు... ఏం చేయాలో, ఎలా చేయాలో చెప్పగలడు. అది అనుభవం వలన వచ్చిన నైపుణ్యం. ఒక ఇంటి పెద్ద సలహాలు తీసుకుంటే మనం చేసే పనులు చాలా సులువుగా, తొందరగా అయిపోతాయి. అలా చేయటం వలన బంధాలు కూడా బలపడతాయి.

కష్టపడి పనులు చేయడం కాదు... సులువుగా చేయటం ముఖ్యం. ప్రస్తుతం మనం 'టెక్నాలజీ' బానిసలం. 'కంప్యూటర్' సలహాలతో చాలా పనులు చేస్తున్నాం. అయితే కొన్ని కుదరవు! వాటిని గుడ్డిగా చేసేయకుండా వాటి గురించి మన 'పెద్ద'లను సంప్రదించి చేయగలిగితే కచ్చితంగా దాని ఫలితం బాగుంటుందనేది నిజం!

అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు తీసుకుని మనం చేయబోయే పనులు విజయవంతంగా పూర్తి చేద్దాం!

అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ.....



Ramu.P




✦ **పి.వాసుదేవరావు శ్రీలేఖ, సికింద్రాబాద్.**

నిష్కల్మషమైన మీ పత్రిక, హాస్యానికి, వినోదానికి మాత్రమే చిరునామా గాక, తెలుగు మెరుగు పరుచుకోవడానికి కూడా దోహద పడుతుంది. ఈ పత్రికలో రాజకీయాలు, వ్యూహాలు ప్రతివ్యూహాలు, ఎత్తుకు–పైఎత్తులు, రాక్షసనీతి, అధర్మ నీతి... లాంటివి ఉండవు. అందుకే, మీ పత్రికలోని ప్రతిఅక్షరం–పదం (పాఠకులకు), వినోదం, హాస్య ప్రాప్తికే గాక, హృదయాలు– మనస్సులు, కల్మషం–కాలుష్యం చెందకుండా... ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి! ఇంకేం కావాలి?... చిన్న–పెద్ద, ఆడ– మగకు? సమాజానికి? అందుకే అన్ని విద్యా కేంద్రాలు, గ్రంథాలయాలు, కార్యాలయాలు తప్పక తెప్పించాలి హాస్యానందాన్ని. వద్దన్నా చదువుతారు అందరూ! కార్టూన్లు, చిన్న కథలైతే తప్పనిసరిగా. నవ్వితేలిక పడటమే గాక తెలుగు కూడా మెరుగు పరుచుకుంటారు.




✦ **మధు నివ్రితి పి. ఎస్, హైదరాబాద్**


మీది హాస్యానికి తిరుగులేని మేటి పత్రిక(ను)... వార పత్రికగా మారిస్తే బాగుంటుంది (అని మా విన్నపం). మీ / మా పత్రిక కొరకు... మళ్లీ ఒక నెల వేచి చూడటం మా వల్ల కాదు. దీనిలోని కార్టూన్లు, చిన్న కథలు ఇంటిల్లిపాదీ వారిలో... పుస్తకం చదివే అలవాటు మళ్ళీ మొదలు పెట్టింది. హాస్యం మాత్రమే కాదు, జీవిత సత్యం కూడా బోధ పడేలా చేస్తున్నాయి. మహాత్ముడే అన్నాడు అన్ని అలవాట్లలో పుస్తక పఠనం అతి గొప్పది, మంచిది అని. హాస్యానందం అయితే ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.


✦ **ఎన్.ఎస్.రావు, విజయవాడ**

ఆరోగ్యమే మహా భాగ్యము అని అందరూ అంటారు... కానీ... నేనైతే ఆనందమే మహా భాగ్యము' అంటాను. ఎందుంటే ఆనందము అనారోగ్యాన్ని మన దరికి చేరనివ్వదు. కనుక ఇంతటి ఆరోగ్యకరమైన ఈ హాస్యానందం మంత్లీ... వీక్లీగా మారి అందరికీ మరింత ఆనందాన్ని పంచాలని 'స్ట్రాంగ్లీ' కోరుకుంటున్నాను. ఈ ఆనందం నెలకో డోసు కాకుండా... వారానికో డోసు పడాల్సిందే!

✦ **శ్రీలత, విశాఖపట్టణం**

ఒక మంచి పత్రికను ఒక కమిట్‌మెంట్‌తో ప్రచురిస్తున్న మీకు అభినందనలు. ముళ్ళపూడి కథల పోటీలో బహుమతులు పొందిన కథలు అన్నీ చాలా బావున్నాయి. ఇతివృత్తం కొత్తగా ఉండి, నవ్వించడంలో సఫలీకృతమయిందనే మేము భావిస్తున్నాము. అన్ని కథలు ఒకే సంచికలో వేయడం మరీ బాగుంది!







# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు
**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**




కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్
**శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.








**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



# మిత్రం!

-BOMMAN


ఒరే హరీ నువ్వా!!
గిరీ నువ్వేట్రా!!
ఎన్నాళ్ళయిందిరా మనం కలిసి! ఎన్నో కబుర్లు చెప్పుకోవాలి.
ఎన్నేళ్ళయిందిరా నిన్ను చూసి! మనం ఎన్నో మాట్లాడుకోవాలి. మరెన్నో కబుర్లు, ముచ్చట్లు...
ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్...
ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్...
ఆఁ... డియర్! వచ్చేస్తున్నా టూ మినిట్స్‌లో.
ఇదిగో వచ్చేస్తున్నా బంగారం వన్ మినిట్ లో.
బొమ్మన్

# హాస్యానందం సౌజన్యంతో కార్టూన్ పోటీలు

ప్రముఖ కార్టూనిస్ట్
శ్రీబాచిగారు,
తమ తల్లిగారు
**శ్రీమతి అన్నం భాగ్యవతి(బాచి)గారి**
స్మారకార్థం ఈ కార్టూన్ పోటీలు
నిర్వహిస్తున్నారు.




## శ్రీమతి అన్నం భాగ్యవతి స్మారక పురస్కారం

పాల్గొన్న వారందరికీ సర్టిఫికేట్లు.

**మొదటి బహుమతి**
రూ.5000/-లు,
మెమెంటో+ సర్టిఫికేట్

**రెండవ బహుమతి**
రూ.3000/-లు,
మెమెంటో+ సర్టిఫికేట్

**మూడవ బహుమతి**
రూ.2000/-లు,
మెమెంటో+ సర్టిఫికేట్

**జ్యూరీ బహుమతులు**
ఒక్కో కార్టూన్‌కి
రూ.500/-లు

---

హాస్యాభిమాని, కార్టూనిస్టులు
**శ్రీఎస్.వి.రమణ,(హైదరాబాద్)గారు**
తమ తల్లిదండ్రులు
**శ్రీసోమయాజుల శివరామయ్య,**
**శ్రీమతి హైమవతి గార్ల స్మారకార్థం**
ఈ కార్టూన్ పోటీలు
నిర్వహిస్తున్నారు.




**మొదటి బహుమతి**
రూ.2500/-
& మెమెంటో+ సర్టిఫికేట్

**రెండవ బహుమతి**
రూ.1500/-
& మెమెంటో+ సర్టిఫికేట్

**మూడవ బహుమతి**
రూ.1000/-
& మెమెంటో+ సర్టిఫికేట్

ముఖ్య గమనిక:
- ఈ కింది మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను!
  **sreedhar.annam@yahoo.in**
- రెండు పోటీలకు విడివిడిగా కార్టూన్లు పంపవలెను.

**ఒక ప్రముఖ కార్టూనిస్ట్‌కి సన్మానం**

ఆగష్టు 15న నిర్వహించబడే సభలో సగర్వంగా బహుమతులు అందజేస్తాం! తరువాత పోస్ట్‌లో పంపడం జరగదు!
వివరాలు హాస్యానందం ఆగష్టు సంచికలో తెలియజేస్తాం!

**కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 20-07-2023**




డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ పాలక మండలి సభ్యులు*
90320 44115

**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

**(గత సంచిక తరువాయి)**

**"మా**స్టారూ!... డిటిపిలో పొరపాటు... మా స్టాఫ్ సరిగ్గా ప్రూఫ్ చూసినట్లు లేదు అన్నాడు. ఇకమీద తప్పు జరగనివ్వను. నాదీ పూచీ అంటూ నా సంగతి తెలిసిన వీర్రాజు ఎంతో వేడుకోలుగా కాళ్ళకు మొక్కాడు.

'అలాగే...' అంటూ ముభావంగానే నాలుగు మాటలు మాట్లాడి వచ్చేసా. కానీ, మనసులో మాత్రం ఏదో తెలియని బాధ. సమాజంలో అందరికీ ఉపయోగపడే పుస్తకాల కొలువులోనే భాష పట్ల ఇంత నిర్లక్ష్యమా?! అంటూ ఆ రాత్రంతా కలత నిద్రతోనే గడిపాను. రెండు రోజులకు గానీ ఆ'వేదన' చల్లారలేదు.

✦✦✦

ఆ రోజు నాకు బాగా గుర్తు.

చలికాలం కావడంతో ఉదయం ఆరు గంటలు అవుతున్నా ఇంకా పూర్తిగా వెలుతురు రాలేదు. ఇంతలో జనాలు పరుగెడుతున్న అలికిడి... ఒకటే గోల... అరుపులు.

నా శ్రీమతి ఇచ్చిన కమ్మని కాఫీ తాగుతూ దినపత్రిక చదువుతున్న నేను ఒక్క ఉదుటున వాకిట్లోకి చేరా. గుంపులో ఓ గోవిందయ్యను పట్టుకుని విషయం ఏమిటంటూ ఆరా తీసా.

'ఊరంతా గగ్గోలు పెడుతున్నా ఇంకా మీకు తెలియలేదా మాస్టారూ?' అంటూ నన్నో వెంగళప్పను చూసినట్టు చూసాడా మనిషి.

కోపం కట్టలు తెంచుకుంటున్నప్పటికీ, తెలుగు సినిమా కామెడీ యాక్టర్ తీరులో 'కూల్...కూల్...కంట్రోల్...కంట్రోల్ యువర్ సెల్ఫ్' అనుకుంటూ..."తెలియదయ్యా! ఇంతకీ ఏం జరిగింది?" అన్నా.

"మన కొత్త చెరువు ఒడ్డు ఆంజనేయస్వామి గుడిలో దొంగతనం జరిగింది మాస్టారూ! స్వామి వారి నగలు, హుండీలో డబ్బులు అన్నీ ఎత్తుకుపోయారట!" అంటూ గుడివైపు పరుగుతీసాడా గోవిందయ్య.

'అరే... దేవుడి గుడిలో దొంగతనమా! కలికాలం!! అయ్యో...' అనుకుంటూ వీధి అరుగు మీదే కూలబడ్డా.

కాసేపటికి తేరుకుని, లుంగీ కట్టుతోనే గుడికి బయల్దేరా. అప్పటికే చాలా మంది పోగయ్యారక్కడ.

"మాస్టారూ! రండి... ఇలా కూర్చోండి!" అంటూ గ్రామపెద్దలు కుర్చీ చూపించారు.

ఓ పెద్దాయన అప్పటికే మాట్లాడుతున్నాడు.




'మన గ్రామస్తులంతా ఈ విషయంలో ఒక్కమాట మీద నిలబడాలి. నేరస్తులను పట్టుకోవడంలో అందరూ సహకరించాలి'... ఉపన్యాసం కొనసాగుతోంది. ఆ మాటలు వింటూ నాలో నేను నవ్వుకుంటున్నా. నా 'సంగతి' తెలిసిన ఓ పెద్దమనిషి, "ఎందుకు మాస్టారూ... అలా నవ్వుతున్నార"ని చెవిలో నెమ్మదిగా అడిగాడు.

"మరే... వాక్యానికో తప్పు మాట్లాడితే నవ్వు రాదా!" **గ్రామస్తులు** అనకూడదు. **గ్రామస్థులు** అనాలి. అలాగే, **నేరస్తులు** అనకూడదు. **నేరస్థులు** అనాలి. ఆ పెద్దమనిషికి ఇవేవీ తెలియవు!" అంటూ నవ్వు

కొనసాగించా.

"ఆపండి మాస్టారూ... ఈ మాటలు వింటే దొంగల సంగతి ఎలా ఉన్నా... ముందు మిమ్మల్ని చితక్కొడతారు అన్నాడు.

"ఇది ఆస్తిక లోకానికే పెద్ద సవాలు..." ఆ పెద్ద మనిషి ఉపన్యాసం ఇంకా కొనసాగుతూనే ఉంది.

"విన్నారా అండి! తప్పుల వరద ఆగడం లేదు. **ఆస్తిక** అనకూడదు. **ఆష్థిక** అనాలి!" అంటూ ఇందాకటి పెద్దమనిషి చెవిలో చెప్పా.

ఏమనుకున్నాడో ఏమో కానీ... అతగాడి ముఖంలో రంగులు మారడం స్పష్టంగా గమనించాను. కానీ తమాయించుకుని–


"మీ తెలుగు బాధ కన్నా ఆ దొంగల బాధ తట్టుకోవడం తేలిక. ఇక బయల్దేరండి. బడి కెళ్ళే టైం అయ్యింది..." అంటూ ఇంటి దారి చూపించాడా పెద్దమనిషి రెండు చేతులెత్తి నమస్కారం చేస్తూ.

✦✦✦

"వరుసగా నాలుగు రోజులు సెలవలు వచ్చాయి కదా. ఎక్కడికైనా వెళ్దాం నాన్నా!.." అంటూ పిల్లలు గొడవ చేస్తుంటే కాదన లేకపోయా.

"సరే... కావలసినవన్నీ సర్దుకోండి. రాత్రి బస్సుకు బయల్దేరి... అత్తయ్య వాళ్ళింటికి వెళ్దాం!" అన్నానో లేదో పిల్లలిద్దరూ–

"హై... హై..." అంటూ మాయాబజార్‌లో చిన్నమయ్య వెనకాల అరిచే లంబు, జంబు మాదిరిగా అరవటం మొదలుపెట్టారు.




'అమ్మనుడిని అటకెక్కిస్తారా!' సౌజన్యంతో

అనుకున్న సమయానికి బస్టాండుకు చేరుకున్నాం. 'ప్రయాణీకులకు విజ్ఞప్తి... ఈ ప్రాంగణం మనందరిది. దీన్ని పరిశుభ్రంగా ఉంచండి... బస్టాండు ప్రాంగణం రద్దీగా ఉంది. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సీటిచ్చి సహకరించండి.' కమ్మనైన గొంతు మైకులో వినిపిస్తోంది.

అయినా... ఏదో తేడాగా ఉందే... అంటూ బ్రహ్మానందం తీరులో ఫోజు పెట్టి ఆలోచించడం మొదలుపెట్టా. మళ్ళీ వినబడింది... 'ప్రయాణీకులకు విజ్ఞప్తి...'

అదిగో దొరికింది... పరుగెత్తుకుంటూ ఎంక్వైరీ కౌంటర్‌కి చేరుకున్నా.

అక్కడ మైకు ముందున్న అమ్మాయితో 'నువ్వేనా అమ్మా... మైకులో సూచనలు చెబుతోంది' అన్నా.

"అవునండీ!" అన్నదా అమ్మాయి సిగ్గు పడుతూ... వంకరలు తిరుగుతూ.


"సిగ్గుపడటం ఆపు! నీ మాటలు విని, నేను సిగ్గుతో చచ్చిపోతున్నా. అసలేం జరుగుతోంది. ఇది తప్పు అని చెప్పేవాళ్ళే లేరా!".. అంటూ వీరావేశంతో అనేసరికి చుట్టపక్కల వాళ్ళంతా పోగయ్యారు.

"ఏమైంది మాస్టారూ? మీకు టికెట్లు దొరక లేదా?" అంటూ ప్రశ్నల వాన కురిపించారు.

"అవేవీ కాదండీ!... ఈ అమ్మాయి **'ప్రయాణీకులు'** అని పలుకుతోంది. అది తప్పు. **'ప్రయాణికులు'** అనాలి. ప్రాంగణాన్ని 'పరిశుభ్రంగా' ఉంచమని చెబుతోంది... **'పరిశుభ్రం'** అనే పదం తప్పు. **'పరిశుభ్రం'** అనాలి. **'గర్భిణీ స్త్రీలు'** అన్నది. అది కూడా తప్పే. గర్భం స్త్రీలకు మాత్రమే వస్తుంది కదా. అందుకని **'గర్భిణులు'** అంటే సరిపోతుంది. అలాగే **'బాలింతలు'** అనకూడదు... **'బాలెంత'** అనాలి... మైకులో ఇన్ని తప్పులు చెబుతుంటే అధికారులు ఏం చేస్తున్నారండీ. ఎవరికీ వినబడటం లేదా?... అధికారులు పట్టించుకోరు. వినేవాళ్ళకి తెలియదు. అసలేం జరుగుతోందిక్కడ!"

పిల్లలు బిత్తరపోయి చూస్తున్నారు. పెద్దలు మాట్లాడే సాహసం చెయ్యడం లేదు. నాకు ఆవేశం ఆగడం లేదు.

**దీని పర్యావసనం వచ్చే సంచికలో...**



# నవ్వులాట



గాంధీ మనోహర్, 98490 51846

## అన్ని రోజులు మనవి కావు

**చ**లపతి పని చేస్తున్న ఆఫీస్ కు వరసగా మూడు రోజులు సెలవలు వచ్చాయి.

అనుకోకుండా భార్య పుట్టింటి వెళ్ళడంతో తను ఇంట్లో ఒంటరిగా వున్నాడు.

ఇంట్లో వున్న టీవీ చెడిపోయింది.

చలపతికి నవలలూ, మేగజైన్స్, పేపరూ లాంటివి చదవే దురలవాటు చిన్నప్పట్నుండి లేదు. ఇకపోతే సెల్‌ఫోన్‌ని కేవలం మాట్లాడు కోవడానికి తప్ప అందులో వాట్స్ అప్పులూ, ఫేసు బుక్కులూ చలపతి చూడకూడదని... ఐ స్పెషలిస్ట్ హెచ్చరించాడు


ఈ కారణాలవల్ల చలపతికి రొంబ బోర్ కొడుతోంది. ఏం చేయాలో తోచక తన ఫ్రెండ్ సోంబాబుకు ఫోన్ చేశాడు. తన పరిస్థితి చెప్పి పేకాట ఆడదాం రమ్మని సవినయంగా ఆహ్వా నించాడు. తను ఊళ్ళో లేనని చెప్పి, ఇలాంటి అవకాశాన్ని తను సద్వినియోగం చేసుకోలేక పోయినందుకు తెగ బాధపడ్డాడు సోంబాబు.

చలపతికి ఏం చేయాలో తోచక నిద్రపోదా మని హాల్లో వున్న సోఫాలోనే పడుకున్నాడు.

ఇంతలో సోంబాబు ఫోన్ చేసి– "ఇలాంటి గోల్డన్‌ఛాన్స్‌ని యూజ్ చేసుకోవచ్చుగా" అని అన్నాడు.

అర్థం కాక 'అంటే' అన్నాడు చలపతి.

"అంటే అంటావేంట్రా!... చాలామంది మగాళ్ళు చేసే పనే అది. ఆ మాత్రం అండర్ స్టాండ్ చేసుకోలేవా?" అన్నాడు సోంబాబు.




"మందా?... లేదురా! ఆ మధ్య కల్తీ సరుకు తాగి నెల రోజులు హాస్పిటల్లో వున్నాగా... అప్పట్నుండి తాగడం పూర్తిగా బంద్ చేశా!" అన్నాడు బాధగా.

"ఆ విషయం నాకు తెల్సుగానీ...నేను దాని గురించి అనడం లేదు!" అన్నాడు సోంబాబు.

"మరి ఏంటో చెప్పు!.." అన్నాడు లిటిల్ బిట్ చిరాకుతో

"అదేరా... ఎవరైనా అమ్మాయిని ఇంటికి పిలిపించుకుని కాసేపు స్వేద తీరచ్చుగా!" అన్నాడు సోంబాబు.

"నోర్ముయ్ రా!.. ఈ విషయ మా ఆవిడకు గానీ తెలిస్తే, నన్ను చంపీ, తను కూడా మా బాత్‌రూమ్‌లో వున్న ప్యారడైజ్ పినాయిల్ తాగి ఆత్మహత్య చేసుకుంటుంది.' అన్నాడు చలపతి.

"నీదెప్పుడూ నెగటివిటి ధోరణే! మీ ఆవిడకు ఎలా తెలుస్తుంది?..." సోంబాబు సెమీ కోపడ్డాడు.

"లేదురా! మా ఆవిడ సంగతి నీకు తెలీదు. చూడ్డానికి నా భార్య సన్నగా వున్నా... తను పరమ గయ్యాళి! నేను చింతాకంత తప్పు చేస్తే, అరిటాకంత గొడవ చేస్తుంది. నేనైతే ఆపని చేయలేను." అని ఫోన్ కట్ చేశాడు చలపతి.

సోంబాబు చెప్పిన సలహా చలపతి హంట్ చేస్తోంది. పడుకున్నా నిద్ర రావడం లేదు... లైఫ్ చాలా చిన్నది... కోరికల్ని చంపుకుని బతకడం కంటే చావడం మేలు!' అని ఆ మధ్య విన్న మోటివేషనల్ స్పీచ్ చలపతికి గుర్తుకు వచ్చింది.

దాంతో చలపతి వెంటనే మొబైల్ తీసుకుని సోంబాబుకి కాల్ చేసి– "రేయ్ ! డబ్బు ఇస్తే వచ్చే అమ్మాయొకరు నీకు తెల్సని... పోయిన ఆదివారం మీ ఇంట్లో మనం బిర్యాని తింటు న్నప్పుడు నువ్వు అన్నావుగా... ఆ అమ్మాయి ఫోన్‌నెంబర్ పంపిస్తావా?" అని చలపతి అడిగీ అడగ్గానే పంపాడు సోంబాబు.

ఆ అమ్మాయి పేరు మలీనా. ఆమెకు ఫోన్ చేశాడు. గంటలో వచ్చింది.

"ఈ రాత్రంతా నాతోనే వుండీ... పొద్దునే సెవన్ థర్టీకి వెళ్లిపోవాలి.. ఎంత తీసుకుంటా వేంటీ ?" అని అడిగాడు చలపతి.

ఆమె 'పదివేలు' అంది.

'ఓకే నో ప్రాబ్లం!' అని అన్నాడు చలపతి.

✦ ✦ ✦

పొద్దున్నే సెవన్ థర్టీ అయింది. మలినా వెళ్ళిపోతుండగా ఐదొందలు ఇచ్చాడు చలపతి.

"ఏంటిది? నేను పదివేలు అన్నాగా!" అంది మలీనా.

"అప్పుడు నీతో బేరం ఆడితే నీకు మూడ్ సరిగా వుండదని అలాగే అన్నాను. నా దృష్టిలో నీ రేటు ఇంతే! వెళ్ళు!!..." అన్నాడు చలపతి సిగరెట్ వెలిగించుకుంటూ.

"ఇది అన్యాయమండీ! మరీ దారుణంగా ఐదొందలు ఎలా ఇస్తారండీ?.. పోనీ రెండు వేలు అయినా ఇవ్వండి... ప్లీజ్! " అని బతి మాలుకుంది మలీనా.

"ఇదిగో చూడు!... ఈ ఏరియా సర్కిల్

ఇన్స్‌పెక్టర్ నా చిన్నప్పటి దోస్తు... వాడికి చెప్పాననుకో... ఏదో ఒక కేసులో ఇరికించి నిన్ను జైల్లో పెట్టిస్తాడు!" అని అబద్ధం చెప్తూ ఆ సి.ఐ. తన వాట్స్‌అప్‌లో వున్న ఫోటో చూపెట్టాడు.

దాంతో మలీనాకు చలపతితో గొడవ పెట్టుకోవడం ఇష్టం లేక వెళ్ళబోయింది.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. చలపతి వెళ్లి కిటికీ కర్టన్ తొలగించి చూశాడు.

బయట తన భార్య వుంది. తన కాళ్ళ కింద డైనమెట్ పేలినట్టు ఫీల్ అయ్యాడు.

మలీనాను దాక్కోమని వేడుకున్నాడు.

"నేను వెళ్ళిపోతాను!"అంది ఆమె.

చివరికి మలీనా కాళ్ళు పట్టుకుని బతిమాలాడాడు.

"నీ మెళ్ళో వున్న గోల్డ్ చేయినూ, చేతికున్న ఉంగరం ఇస్తే మీ ఆవిడకు కనిపించకుండా దాక్కుంటాను!" అంది మలీనా.

ఏమీ ఆలోచించకుండా చైనూ, ఉంగరం ఇచ్చేశాడు చలపతి.

మలీనా దాక్కుంది. డోర్ తీశాడు చలపతి.

చలపతి భార్య లోపలికి వచ్చింది.


"నువ్వు రేపు వస్తానని చెప్పవే..." అని భయం బహిర్గతం కాకుండా భార్యను అడిగాడు చలపతి.

"మా బాబాయ్ వాళ్ళ కారు వస్తోంటే ఈ రోజే వచ్చేశాను. ఆ విషయం నీకు చెబుదామంటే నా ఫోన్ స్విచ్ఛాఫ్ అయిపోయింది." అని లగేజీ హాల్లో పెట్టి బాత్‌రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకుంది.

ఉంగరం, చైను గురించి ఆర్గ్యుమెంట్ పెట్టుకుంటే మొదటికే మోసం వస్తుందని మలీనాను పంపేశాడు చలపతి.

కాసేపయ్యాక సోంబాబుకు ఫోన్ చేశాడు. జరిగిన దుర్ఘటన చెప్పి– "మలీనాకు కావాలంటే పదివేలు ఇస్తాను. ఆ చైను, ఉంగరం ఇచ్చేట్టు మాట్లాడు... ఆ రెండూ మా ఆవిడ పెళ్ళైనకొత్తలో నా బర్త్‌డే గిఫ్ట్‌గా ఇచ్చింది." అని వస్తున్న ఏడుపుని ఆపుకుంటూ అన్నాడు చలపతి.

'సరే' అని మలీనాకు కాల్ చేశాడు సోంబాబు. స్విచ్ఛాఫ్ అని వచ్చింది.




అదే విషయం చలపతికి చెప్తూ– "తను ఎక్కడుంటుందో నాకు అడ్రస్సు తెలీదు. ఎప్పుడూ ఫోన్ చేసే మాట్లాడేవాణ్ని..." అన్నాడు సోంబాబు.

మలీనాకు సోంబాబు, చలపతి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ఛాఫ్ అనే వచ్చేది. కొన్ని నెలల తర్వాత చలపతి ఫోన్ చేస్తే ఓ అమ్మాయి లిఫ్ట్ చేసింది.

మాట్లాడుతున్నది మలీనా అనే నిర్ధారణతో– "మలీనా! ఆ నైట్ నాతో గడిపినందుకు నీకు పదివేలు ఇస్తాను... నా చైనూ, ఉంగరం ఇచ్చేయ్ ప్లీజ్" అని అన్నాడు.

ఫోన్ లిఫ్ట్ చేసిన అమ్మాయి– " చెత్త వెధవ! ఎవడ్రా నువ్వు? నన్ను ఎవరనుకుంటున్నావ్?" అని అనగానే–అది మలీనా కాదనీ, ఎవరైనా మూడు నెలలు ఫోన్ రీచార్జ్ చేయకుండా వుంటే ఆ నెంబర్ వేరే వాళ్ళకు ఇచ్చేస్తారనీ ఎవరో చెప్పిన విషయం చలపతికి ఇప్పుడు గుర్తుకు వచ్చింది. ఆ విధంగా మలీనా ఫోన్ నెంబర్ ఇప్పుడు వేరే వాళ్ళకు ఇచ్చినట్టు వున్నారని తెల్సుకుని ఆ నంబర్‌కు కాల్ చేయడం మానేశాడు చలపతి.

ఒకరోజు చలపతి ఆఫీస్ నుండి ఇంటికి వచ్చాడు.

"నిజం చెప్పు! నీ చైనూ, ఉంగరం దొంగలు తీసుకుని పోయినట్టు నాతో అబద్ధం చెప్పావు కానీ, ఏం జరిగిందో నీ ఫ్రెండ్ సోంబాబు భార్య నాకు అంతా చెప్పింది." అంది. దాంతో స్పృహ తప్పి పడిపోయాడు చలపతి.






# కార్టూన్ పోటీ ఫలితాలు

హాస్యానందం సౌజన్యంతో
ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీటీ.వీ.శ్రీరామ్‌ప్రసాద్ మరియు
శ్రీమతి లక్ష్మిగార్లు
**కీ॥శే॥ తోరహతుల వెంకటరత్నం, శ్రీమతి వనజాక్షమ్మ స్మారక పురస్కారం మరియు కీ॥శే తోరహతుల నాగేశ్వరరావు స్మారక పురస్కారం** కార్టూను పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలలో మన కార్టూనిస్టులు పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు. బహుమతులు పొందిన కార్టూనిస్టులకు శుభాకాంక్షలు.

ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ కార్టూనిస్టు శ్రీ ఏవీఎమ్‌గారికి, ప్రముఖ సాహితీవేత్త డా॥కప్పగంతు రామకృష్ణగారికి కృతజ్ఞతపూర్వక నమస్సులు....

-ఎడిటర్

**న్యాయ నిర్ణేతలు**

**శ్రీ ఏవీఎమ్**
ప్రముఖ సీనియర్ కార్టూనిస్టు


**డా॥ కప్పగంతు రామకృష్ణ**
ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ
పాలక మండలి సభ్యులు



**కీ.శే.తోరహతుల వెంకటరత్నం శ్రీమతి వనజాక్షమ్మ దంపతుల పురస్కారం-2023 పొందిన కార్టూన్**

**నగదు బహుమతి-**
**10,116/-**

**జ్ఞాపిక**
+
**ప్రశంసాపత్రం**



తలిదండ్రులు చూపిన వాత్సల్యానికీ, నాకు వారిపై ఉన్న ప్రేమ, గౌరవం,
అన్న గారిచ్చిన ప్రోత్సాహం.. ఆ జ్ఞాపకాలే నాకు ఈ పోటీకి ప్రేరణనిచ్చింది.
2019లో ఈ ఊహ వచ్చినా... కరోనా వల్ల ఆలస్యంగా ఇపుడు కార్యరూపం సంతరించుకుంది.
ఈ పోటీ నిర్వహణకు సహకరించిన హస్యానందం రాము గారికి, న్యాయ నిర్ణేతలకు
మా హృదయ పూర్వక ధన్యవాదాలు.

-టీ.వీ.శ్రీరామ్‌ప్రసాద్ & శ్రీమతి లక్ష్మి


**5**

**ప్రత్యేక బహుమతులు**


**నగదు బహుమతి-1,116/-**


**+**


**ప్రశంసాపత్రం**








# కార్టూన్ పోటీ ఫలితాలు

**రెం**డు క్యాటగిరిలో సుమారు 500 కార్టూన్లు వచ్చాయి. అయితే ఈ పోటీకి న్యాయనిర్ణేతగా వ్యవహరించిన నేను గమనించిన ముఖ్య విషయమేమిటంటే చాలా కార్టూన్లు పాత కార్టూన్ల ప్రభావంతోనే వేసినట్లున్నాయి. మన ఆలోచన పరిధి పెరిగి, కొత్త కొత్త ఐడియాలతో కార్టూన్లు వేస్తే మంచి గుర్తింపు వస్తుందని నా నమ్మకం! ఎక్కువశాతం 'ఎవేర్‌నెస్ మెసేజ్‌లు' పంపారు. నిజానికి అవి కార్టూన్లుగా పరిగణలోకి రావు! అంతర్లీరంగా 'హాస్యం' ఉంటూ ఒక మెసేజ్ ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం!



ఈ కార్టూన్ పోటీ నిర్వహకులకు, పోటీలో పాల్గొన్న కార్టూనిస్టు మిత్రులకు, విజేతలకు, హాస్యానందంకు అభినందనలు.

**ఏవీఎమ్**

**ఓ** అందమైన చిత్రం... అంతే అందమైన క్యాప్షన్...చూసిన (చదివిన) వారి పెదాలపై చిరునవ్వు తప్పనిసరి.

బాధలు, కన్నీళ్ళు, కష్టాలు... అన్నీ హుష్... కాకి!

ఈ హాస్యానందాన్ని అందరికీ పంచాలనే ఆలోచనతో కార్టూనిస్టు శ్రీరామ్ ప్రసాద్‌గారు హాస్యానందం సౌజన్యంతో రెండు విభాగాల్లో ఈ కార్టూన్ పోటీలు నిర్వహించారు.

కార్టూనిస్ట్‌ల నుంచి అనూహ్యమైన స్పందన ఈ పోటీలకు వచ్చింది. సుమారు 500 దాకా కార్టూన్లు పరిశీలనకు వచ్చాయి.

వీటన్నిటినీ న్యాయనిర్ణేతలు నిశితంగా పరిశీలించి, విజేతలను ఎంపిక చేయటం జరిగింది.

అయితే ఇందులో నీట్‌గా ఉన్న బొమ్మలు, క్యాప్షన్లు, నేటి ట్రెండ్‌కి తగ్గ ఐడియాలు పరిగణలోకి తీసుకుని ఈ బహుమతులు ఇవ్వటం జరిగింది. బాధాకరమైన విషయమేమిటంటే మనం ఎప్పుడు చూసే భార్యాభర్తల కార్టూన్లు ఎక్కువశాతం ఎంట్రీలుగా వచ్చాయి.

నేను, శ్రీఏవీఎమ్‌గారు, నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఉండే కార్టూన్లకు బహుమతులు నిర్ణయించటం జరిగింది.

బహుమతి పొందని కార్టూన్లు బాగోలేదని కాదుగానీ...ఇంకాస్త మెరుగైన ఐడియాలైతే బావుండేది అనిపించింది.



పోటీ నిర్వాహకులకు, పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులందరికీ అభినందనలు, విజేతలకు శుభాకాంక్షలు!

న్యాయ నిర్ణేతగా నన్ను నిర్ణయించిన హాస్యానందం రాముగారికి కృతజ్ఞతలు.

**డా॥ కె. రామకృష్ణ**

**కీ.శే. తోరహతుల నాగేశ్వరరావు పురస్కారం-2023 పొందిన కార్టూన్**

**నగదు బహుమతి- 10,116/-**

**జ్ఞాపిక + ప్రశంసాపత్రం**



**5**

**ప్రత్యేక బహుమతులు**

**నగదు బహుమతి-1,116/-**

**+**


**ప్రశంసాపత్రం**

















**సృష్టిలో నవ్వే లక్షణం ఒక్క మనిషికే ఉంది! విచారించడానికి సవాలక్ష కారణాలు ఉన్నాయి!**


**ఆ సవాలక్ష కారణాలని మరుగున పడేయడానికే**

హాస్యానందం

**చందాదారులుగా చేరండి.**



# వేషము మార్చెనూ...



కొత్తపల్లి ఉదయబాబు-
9441860161

**"టిఫిన్ పెడతావా ఆకలేస్తుంది..." భార్యను అడిగాడు వందనరావు.**


**"రిటైర్ అయి మూడు నెలలు అయింది. ఇంక తీసుకున్న రెస్ట్ చాలు... వెళ్లి వాకింగ్ చేసి రండి! అప్పుడు పెడతాను టిఫిన్!" అంది అమరావతి.**

**"మళ్లీ కొత్త ట్విస్ట్ ఏంటి?" అడిగాడు వందనరావు**

"మీరు చేసే ట్విస్టుల కన్నానా!?... రిటైర్ అయిన మొదటి రోజు నుంచి చెబుతున్నాను ప్రతిరోజు వాకింగ్‌కి వెళ్ళి రమ్మని... ప్రతిరోజు ఏదో సాకు చెప్పి దాటేస్తున్నారు. ఇవాళ ఏకాదశి... మంచి రోజు! ఇల్లు కదలండి!!" హుంకరించినట్టుగా అంది అమరావతి.

"సాయంత్రానికి పిక్కలు పట్టేస్తాయేమోనే..." నసిగాడు.

"ఈ గుంటనక్క కారణాలే వద్దన్నాను. వాకింగ్‌కి వెళ్లి వస్తేనే టిఫిన్. ఏం పెట్టినా పీకల్దాకా తినెయ్యడమూ... మంచమెక్కేయ్యడమూ...మొన్న బి.పి. చూపించుకోవడానికి డాక్టర్ దగ్గరకు వెళ్తే వంద కేజీల బరువు ఉన్నారు... ఏదైనా రైస్ మిల్లులో చేరండి. మిమ్మల్ని త్రాసులో కూర్చోబెట్టి ఒకేసారి వంద కేజీల బియ్యం తూచుకోవచ్చు... అందుకైనా పనికొస్తారేమో..." విసుక్కుంది అమరావతి.




"మళ్ళీ నా అలవాట్లు మారితే నన్ను ఏమైనా అంటే ఒప్పుకోను." అన్నాడు బుంగమూతి పెట్టి వందనరావు.

"మీరు బరువు తగ్గాలే గానీ మీరు కోరినవన్నీ కొనివ్వనూ...?" ఆ బుంగమూతి చిదుముతూ అంది అమరావతి.

"సరే అయితే...ఈవేళ్టికి అయిదు రౌండ్లు వేసి వస్తాను."

"క్షేమంగా వెళ్లి లాభంగా రండి." అని గుమ్మం దగ్గరకు వెళ్లి నిలబడింది అమరావతి ఎదురు రావడానికి.

ఇక తప్పదన్నట్టు లేచి ఒక పాత షార్ట్, టీ షర్ట్ వేసుకుని బయల్దేరి పార్కులో అడుగు పెట్టాడు వందనరావు.

ఒక రౌండ్ వేసేసరికి ఆయాసం మొదలైంది.

రెండో రౌండ్ సగంలోకి వచ్చేసరికి ఎక్కువయ్యేసరికి పక్కనే ఉన్న సిమెంట్ బెంచీ మీద కూలబడ్డాడు.

టైట్ టీషర్ట్ , ఒంటికి అంటుకుపోయిన నైట్ ఫాంట్ వేసుకున్న ఒక నలభై సంవత్సరాల ప్రౌఢ- "శుభోదయం అంకుల్...మీరు చాలా క్యూట్‌గా ఉన్నారు... బాడీని వదిలేసి మీ మొహం చూస్తే నలభైలా కనిపిస్తున్నారు అంటే నమ్మండి... మీరు ఏమీ అనుకోనంటే ఒక్క అయిదు నిముషాలు ఈ హెడ్ ఫోన్స్ పట్టుకోండి సర్! ఇవి ఉంటే వాకింగ్ సాగడం లేదు." అని అతని సమాధానం కోసం చూడకుండా లేచింది.

ఈ వంకతో అయినా కాసేపు ఇక్కడే కూర్చోవచ్చు అనుకున్న వందనరావు-"ఎస్... మేమ్!" అన్నాడు.

మరింత హొయలుబోతూ- "సో నైస్ అఫ్ యూ స్వీట్ అంకుల్." అనేసి పరుగుమొదలెట్టింది.

ఇలా ఉచిత సినిమాలు కూడా ఉంటాయా ఇక్కడ...అనవసరంగా మూడు నెలలనుంచి మిస్ అయ్యానే...అనుకుని రెండు మూడు లొట్టలు వేసి ఆమె దగ్గరగా వచ్చినప్పుడు మాత్రం ఆకాశంలోకి చూడసాగాడు వందనరావు.

మరో మూడు రౌండ్లు వేసి ఆమె తన నడక ముగించి హెడ్ ఫోన్స్ తీసుకుంటూ "థాంక్యూ అంకుల్!" అనేసి వెళ్ళిపోయింది.

'హమ్మయ్య... ఇవాల్టికి టిఫిన్ దొరికేసింది. అనుకుని ఉత్సాహంగా మరో మూడు రౌండ్స్ చేసి ఇంటికి వచ్చేసాడు వందనరావు.

కొంచెం భారీ ఘటమేమో ఆ ఐదు రౌండ్లకే అతనికి బాగా చెమటలు పెట్టేసేయ్. అది చూసి అమరావతి చాలా సంబరపడిపోయింది.

మాటల్లో ఆ అమ్మాయి విషయం చెప్పి తనని క్యూట్ అంకుల్ అని కూడా అంది అని చెప్పేసాడు వందనరావు.

"భోజనం అయ్యాక పడుకోకండి షాపింగ్‌కి వెళ్దాం. మంచి మంచి వాకింగ్ ట్రాకులు, మంచి టీషర్ట్‌లు, వాటికి మ్యాచింగ్‌గా నాకు పంజాబీ

డ్రెస్సులు కొంటాను. ఉద్యోగ విరమణ చేశాక 80 వేల రూపాయలు పింఛన్ సంపాదిస్తున్నారు మీకేం తక్కువ? ఓ వారం రోజులు మీరు మానకుండా వాకింగ్ చేస్తే నేనూ వచ్చి మీతో కలుస్తాను. షుగర్ ఉన్నవాళ్లకి వాకింగ్ చాలా మంచిది అంట!" అంది అమరావతి.

"నాకు షుగర్ లేదుకదా మరి నేను ఎందుకు వాకింగ్ కి వెళ్లడం?" గారంగా అడిగాడు వందనరావు.

"ఎందుకా! ఆ ఊబకాయంతో ఎప్పుడో హఠాత్తుగా ఏ గుండెపోటో తెచ్చుకుని నాకు అన్యాయం చేయకుండా ఉండడానికి. మాట్లాడకుండా చెప్పినట్టు చేయండి!" అని భర్త కాళ్ళు చేతులు కడుక్కొచ్చాక టిఫిన్ పెట్టింది అమరావతి.

ఆ మధ్యాహ్నం షాపింగ్‌కి వెళ్లారు.

ఆమె అన్నట్టుగానే దాదాపు 100 ట్రాకులు 300 టీషర్ట్‌లు తీయించి వాటిల్లో మూడేసి కొని, వాటికి మాచింగ్‌గా తనకి మూడు డ్రెస్సులు కొనుక్కుని ఇంటికి వచ్చారు ఇద్దరు.

"మంచి మంచి డ్రెస్‌లే కొన్నావ్ బాగుంది.. మరి తలకి రంగు వేసుకోనా?"అడిగాడు భార్యని.

"పొలం గట్ల మధ్య వరి నారు వేయడానికి సిద్ధంగా ఉన్న పొలం లాటి బట్టతల మీరునూ. మంచి బట్టలేవో కొన్నానని రంగులు వేసుకొని కుర్ర వేషాలు వేస్తానంటే... గట్ల మీద ఉన్న గడ్డి కూడా పీకేస్తాను. అయినా ఈ వారం రోజుల! తర్వాత నుంచి మీ వెనకాల నీడలా పక్కన దయ్యంలా నేను ఉంటాను గా! వీలైతే ఓపని చేసి పెట్టండి." అని ఆ పని చెప్పింది అతనికి.

"అయితే నీ పని జరగడం కోసం నన్ను పావుగా వాడుకుంటు న్నావన్న మాట. తీరా ఆ పావుని కాస్త అవతల వాళ్ళ జేబులో వేసు కుంటేనో..."


"మన పార్కు వెనక వీధిలోనే పోలీస్ స్టేషన్ ఉంది. ఇద్దరినీ అక్కడికి తీసుకెళ్తాను!"

"పరువు పోతుందేమో... అలాంటి పని చేయకే!"

"ఆలోచన మీకు ఉంటే నాకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తారు. మీకు న్యాయం చేసుకోదలుచుకుంటే పరువు పోగొట్టు కుంటారు. ఏది కావాలో మీరే తేల్చుకోండి!" అంది అమరావతి.

✦✦✦






భార్య రాని ఈ వారం రోజులు వందన రావు గాల్లో టిఫిన్లు తింటూనే ఉన్నాడు.

"ఈ వారం రోజుల్లోనే మీ గర్భం జారిం దండోయ్! అంటే వాకింగ్ మీకు పనిచేసింది అన్నమాట. ఇక మీతో పాటు రేపటి నుంచి నేనూ వస్తాను... నేనే కొత్త పనిమనిషిని వెతు క్కుంటాను." అంది అమరావతి

✦✦✦

భర్త పార్కులో నడుస్తున్నంతసేపు ఎవరితో మాట్లాడినా క్రీగంట గమనిస్తూనే తన వాకింగ్ పూర్తి చేసుకునేది అమరావతి.

దాదాపు పార్కులో ఆడవాళ్ళని పరిచయం చేసుకుని తనకు కావలసిన విషయం గురించి విచారించింది. ఒక్కరూ సరి అయిన సమా చారం ఇవ్వలేదు ఆమెకు.


పార్క్‌కి ఎంతోమంది స్త్రీలు వచ్చినా... కేవలం ఆ ఎగరేసుకుని నడిచే ఆమె మాత్రమే తన భర్తతో దాదాపు ప్రతీరోజు మాట్లాడటం చూసింది. ఆడదాన్ని చూస్తే 'బ్రహ్మకైనా పుట్టు రిమ్మ తెగులు' అన్న చందాన ఈ వయసులో ఈయన దానివెనకాల పడిపోతే... వాకింగ్ సంగతి దేవుడెరుగు చేజేతులారా కోతికి పుండు కెలికినట్టవుతుందన్న ఆలోచన రాగానే–

"అలా ముందు వెళ్లిపోకండి. నేనూ వస్తు న్నాను. కుర్రాడిలా ఏమిటా పరుగులు?" అంది అమరావతి.

ఆరోజు అలాగే అయిదు రౌండ్లు వేసి చతి కిలబడ్డారు ఒక బెంచీమీద.

"శుభోదయం అంకుల్!" అంటూ వచ్చి అమరావతిని చూస్తూనే...

"ఓహ్ ఆంటీనా అంకుల్...మీ ఇద్దరు జంట బలే ముద్దుగా ఉన్నారు... బై ది బై నా పేరు రోజీ ఆంటీ. ఈ ఏజ్ నుంచి ఫిగర్ మైంటైన్ చేసుకోకపోతే పనిచేసుకోలేము ఆంటీ. ప్లీజ్ కీప్ దిస్ విత్ యూ అంకుల్... జస్ట్ ఫైవ్ మినిట్స్. ఇదేమో ఉంటే వాకింగ్‌కు అడ్డు... లేకపోతే తోచదు!" అని తన మాట లకు తానే నవ్వేసి... హెడ్ ఫోన్స్, సెల్ ఇచ్చేసి వాకింగ్‌కి వెళ్ళిపోయింది రోజీ.




ఆ హెడ్ ఫోన్స్ భార్య చెవికి యధాలాపంగా తగిలించాడు వందనరావు.

"బలే బలే మగాడివోయ్ బంగారు నా సామివోయ్..." మరో చరిత్ర సినిమాలో పాట వస్తోంది. పాట వస్తోందో లేదో తెలియక ప్లే బటన్ మళ్ళీ నొక్కాడు వందనరావు.

"పుట్టినపుడూ బట్ట కట్టలేదు... పోయేట ప్పుడు అది వెంటరాదు..." వెంటనే హెడ్ ఫోన్ వైర్ తీసి భర్త చేతిలో విసురుగా పెట్టి–

"దాని చెవిలో పెట్టుకున్న దరిద్రాన్ని నాకు తగిలిస్తారేమిటి? అది వింటున్న పాటలేమిటో తెలుసా...'లే..లే..లే...నా రాజా...!' ఇంకా పొద్దున్నే ఏ భక్తి గీతాల్లో వింటుందనుకున్నాను నేను. ఇంకోసారి అవి మీకప్పగిస్తే 'ఇంటికెళ్ళి పోతున్నానమ్మా!' అని చెప్పి వాకింగ్ ఆపేసి ఇంటికొచ్చేయండి. మళ్ళీ మీ చేతుల్లో అది చూశానో చెబుతా మీ పని. అర్థమైందాయా?"

పళ్ళ బిగువున పదునుగా కసురుకుని భర్తని చురచురా చూసింది.


"అలాగే." అన్నాడు వందనరావు.

✦✦✦

ఆ రోజు అమరావతి వాకింగ్‌కి వెళ్ళలేదు. నీరసంగా ఉండి ఇంట్లోనే ఉండిపోయింది.

టీవీలో భక్తి ఛానెల్ చూస్తోంది.

అంతలో ఆయాసపడుతూ నెమ్మదిగా... అడుగులేస్తున్న వందనరావుని జబ్బ పుచ్చుకుని




నడిపించుకుంటూ రోజీ వచ్చింది.

"ఏమిటండీ...ఏమైంది? " అడిగింది అమరావతి.

రాజీ భర్తని పట్టుకోవడం చూస్తుంటే ఆమెకి అరికాల్లో మంట మొదలైంది.

"నీరసంగా ఉందట ఆంటీ!... ఒక రౌండ్ అయ్యేసరికి నీరసంగా కూర్చుండి పోయారు పాపం." అంది రోజీ.

ఈలోగానే మంచినీళ్లు తెచ్చి తాగించబోతే–

"ఇటివ్వండి ఆంటీ!" అని ఆయన భుజం చుట్టూ చేయి వేసి నెమ్మదిగా తాగించింది రోజీ.

"వేడి వేడిగా కాఫీ కలిపి ఇయ్యవే...రోజీకీ కూడా!" అన్నాడు మెల్లగా.

'అల్లాగే!' పళ్ళ బిగువున అంది అమరావతి.

"కూర్చో రోజీ." అన్నాడు వందనరావు.

ఇంతలో రోజీ ఫోన్ మోగింది.

"నేను సరోజను మాట్లాడుతున్నాను... ఎవరూ?" అంది ధీమాగా.

అంతలో అవతల ఫోన్ చేయి మారినట్లు ఒక నిముషం తరువాత... వచ్చిన మాటలు విని–

"అయ్యో! వమ్మగారూ! మీరా; మాట మారి పోయేసరికి ఓరో అనుకున్నాను. అలాగా!... అయ్యో...అలా జరిగినాదా... నడకదారిలో ఉన్నానమ్మగారు. అయిదు నిముసాల్లో మీ ఎదురుగా ఉంటాను. కంగారు పడమాకండి. వచ్చేత్తన్నా!" అని... "వస్తానాంటీ...వెళ్లొస్తానంకుల్!" అని కంగారుగా వెళ్ళిపోయింది రోజీ.

"ఓరినీ! నగరం పనిమనుషులు ఇలా ఉంటున్నారా..." అనుకుని కాఫీ కలపడానికి వంట గదిలోకి నడిచింది అమరావతి.


## కె.బి.ఎన్ కాలేజి వారు నిర్వహిస్తున్న కార్టూన్ పోటీ

హాస్యానందం సౌజన్యంతో

**కె.బి.ఎన్.కాలేజి, విజయవాడ వారు**

ఈ కార్టూన్ పోటీని నిర్వహిస్తున్నారు.

నేటి విద్యా వ్యవస్థని, అలాగే కె.బి.ఎన్. కాలేజి ప్రాముఖ్యాన్ని ప్రతిబింబించేలా కార్టూన్లు ఉండాలి!

(కాలేజి వివరాలకై 26వ పేజీ చూడండి)

అంశం

**చదువు'కుందా'మా?...చదువు'కొందా'మా?**

**ఒక్కో కార్టూన్‌కి 500 రూపాయలు చొప్పున 20 బహుమతులు+ ప్రశంసాపత్రం!**

నచ్చిన కార్టూన్లు కాలేజి సావనీర్‌లో ప్రచురించబడతాయి. ప్రశంసాపత్రం అందజేయబడుతుంది.

కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ: ఆగస్టు 10, 2023

ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను–
hasyanandampoteelu@gmail.com

# అపస్మారక కథల పోటీ



గంగాధర్ వడ్లమన్నాటి,
9908445969

**గబ గబా మధు దగ్గరకి వచ్చిన లలిత– "ఏవండీ!... మీకోసం గులకరాయి పత్రిక ఎడిటర్ పిల్లబాబు వచ్చాడండీ. హాల్లో కూర్చున్నారు." అని వెళ్ళబోతూ... గిరుక్కున ఇటు తిరిగి... "అయినా అదేం పేరండీ! పిల్లబాబు అని!" చిత్రంగా చూస్తూ అడిగింది.**


అది అతని కొసరు పేరు, అసలు పేరు పి.లక్ష్మణబాబు. వాళ్ళ ఫ్యామిలీ బాబా చెప్పాడని దానిని షార్ట్ చేసేసి పిల్లబాబుగా మార్చేసు కున్నాడు. వాళ్ళావిడ పేరు కూడా ఈ మధ్యనే షార్ట్ చేసేయడంతో ఆవిడ లబోదిబో అందట. తులసీసుజాత పేరుని, తుస్సు గా మార్చేస్తే ఏడవక ఏంచేస్తుందీ?" చెప్పాడు.

"సరిపోయింది!...నే టీ తీసుకువస్తా కానీ, మీరు వెళ్ళండి!" చెప్పి వంటగదివైపు నడిచింది లలిత.

రాస్తున్న కథని టేబుల్ మీద పెట్టి... హాల్లోకి వచ్చాడు.

మధుని చూస్తూనే పళ్ళన్నీ బయటకి నెట్టి– "నమస్తే సార్! ఎలా ఉన్నారు? మీతో చిన్న పనుండి ఇలా వచ్చాను!" చెప్పాడు పిల్లబాబు.

"ఎడిటర్‌గారికి రచయిత కథలతో పని కానీ, రచయితలతో ఏవిటి పని?" అడిగాడు నవ్వుతూ.




"ఏవీ లేదు సార్! మా నాన్న పేరు మీద ఓ కథల పోటీ పెడు తున్నాను. మీ సలహాల కోసం వచ్చాను... అలానే ఈ కథల పోటీకి మీరే జడ్జిగా... అవసరం అనుకుంటే ప్లీడర్‌గా కూడా వ్యవహరించాలని నా ఆశ!" నవ్వుతూ అన్నాడు.

"జడ్జిగా, ప్లీడర్‌గా అంటున్నారు, చివరికి నన్ను దోషిని చేయరు కదా?" అడిగాడు మధు కూడా నవ్వుతూ.

"భలే వారే... అంత పని చేస్తానా! మీరు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తే, ఆ పోటీలో అన్నీ కిక్కిచ్చే కథలు తప్ప... కక్కొచ్చే కథలు ఉండవని బయట నానుడి. అందుకే ఇలా మీ దగ్గరకి..." అని పిల్లబాబు ఏదో అనేంతలో...

"అదీ, మరీ నా కండిషన్స్..." అని మధు ఏదో చెప్పేలోపు–

"తెలుసు సార్! అవి నాకు ఎయిర్‌కండిషన్స్ అనుకుంటాను. మీరు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తే, ఆ పోటీ పూర్తి వివరాలు మీకు పూసగుచ్చి నట్టు చెప్పాలి. పోటీ ప్రకటన, నిబంధనలు, ఇలా ఆ పోటీ అయ్యే వరకూ ఆ పోటీకి సంబంధించిన అన్నిటినీ మీరు పర్యవేక్షిస్తారు. నాకు ఓకే సార్! ఇదిగోండి ఆ పోటీకి సంబంధించిన పూర్తి వివరాలు!" అన్నాడు ఓ కాగితం అందిస్తూ.

ఆ పోటీ ప్రకటన చూస్తూ– "మొదటి బహుమతి పదివేలు, రెండవ బహుమతి ఐదు వేలు, మూడవ బహుమతి మూడు వేలు, వెయ్యి రూపాయిలు చొప్పున పది కథలకు ప్రోత్సాహక బహుమతులు!" అని చదివి... "పెద్ద పోటీనే!" అన్నాడు మధు మెచ్చుకోలుగా చూస్తూ.

ఆ మాటలకి పిల్లబాబు కాస్త సిగ్గుపడుతూ బుర్ర గోక్కుని–

"రచయితలు మంచి కథలు పంపడానికి గాను ఇది ఓ ట్రిక్కండీ... ఈ పోటీ అయిపోయాక, మేం ఊహించినంత గొప్ప కథలు పోటీకి రాలేదూ అని... వెయ్యి చొప్పున ఓ పదమూడు మందికి బహుమతులు ఇచ్చేసి చేతులు దులిపేసుకుంటాను."

"అలాగా! అసలు మీరిచ్చే డబ్బుకి ఓ రచయిత అంత సమయం వెచ్చించి కథ రాయడమే గొప్ప విషయం." అని మరో నిబంధన వైపు చూస్తూ– "ఇదేవిటీ? ఒక రచయిత ఎన్ని కథలైనా పంపవచ్చు అని రాసారు. ఎందుకూ? ఒక రచయిత ఒక కథ పంపితే చాలదూ!" అడిగాడు మధు.

"అలా కాదు సార్!...ఆ బహుమతులు ఇచ్చేసాక, ఆ మిగిలిన బాగున్న కథలన్నీ, ఫ్రీగా సాధారణ ప్రచురణకి తీసేసుకుంటాం సార్! అందుకే అలా పంపమని చెప్పేది."


"అలా ఎందుకయ్యా! మామూలుగా రచయి తలు, సాధారణ ప్రచురణ కోసం కథలు ఎప్పుడూ పంపుతూనే ఉంటారు కదా? మీరు వాటిని వేసుకుంటారు కదా?... మళ్ళీ ఈ ప్రకృతి విరుద్ధమైన కక్కుర్తి అవసరమా?"

"మీకు తెలియందా సార్! సాధారణ

ప్రచురణ కోసమే వచ్చేవి, కాస్త సాదాసీదాగా, చప్పగా,ఉప్పగా ఉంటాయి. అదే ఇలా బహుమతనే ఓ బిస్కెట్ ఆశ చూపావనుకోండీ... కంచెలు తెంచే ఉత్సాహంతో రెచ్చిపోయి... ఒక్కొక్కరూ మూడు, నాలుగు చొప్పున... ఎంచెంచి మరీ మంచి కథలు పంపుతారు. వెయ్యి చొప్పున పదమూడు బహుమతులు వాళ్ళ మొహాన కొట్టాక, మిగిలినవి ఎంచక్కా ఒక దాని తర్వాత ఒకటి మా పత్రికలో వేసేసుకుంటాం!" పళ్ళికిలించాడు.

"అన్యాయవయ్యా పిల్లబాబూ! ఒక వేళ ఏ రచయిత అయినా, నా కథని పోటీ కోసం మాత్రమే పంపాను. సాధారణ ప్రచురణ పేరుతో తీసుకుని ప్రచురింపవద్దూ అంటే?"

"భలే వారే సార్!... తుది నిర్ణయం గులకరాయి పత్రికదే. ఈ విషయమై ఎటువంటి ప్రత్యుత్తరాలకూ తావు లేదు. పోటీలో మార్పులు చేయడానికీ లేదా రద్దు చేయడానికీ పూర్తి హక్కు గులకరాయిదే, అని నిబంధనలలో వ్రాస్తాం కదా!... అందుకని పంపాక ఎవరూ కిక్కురుమనరు!" చెప్పాడు పిల్లబాబు గొప్పగా.





ఇంతలో లలిత టీ తేవడంతో,ఇద్దరూ చెరో కప్పు తీసుకున్నారు. టీ తాగేసి కప్పు టీపాయ్ మీద పెట్టేసి... మరో నిబంధన చూస్తూ–

"ఇదేంటయ్యా? సభకి హాజరు కాని వారికి బహుమతి ఇవ్వడం కుదరదు అని వ్రాసావ్. ఇదేం పైత్యం! అయినా నువ్విచ్చే వెయ్యికి, వారి ఊరు నుండి రావాలంటే... తడిసి మోపెడౌతుంది కదా!" అడిగాడు అసహనంగా చూస్తూ.

"అదంతే సార్! వారు రాకపోతే నాకు ఎంచక్కా బహుమతి డబ్బులు మిగులుతాయి. అయినా అలా బెదిరిస్తే కానీ సభకి రారు సార్! అందరూ రావాలని నా కోరిక, అందుకూ!!" నచ్చ చెబుతున్నట్టుగా అన్నాడు.






"మళ్ళీ ఇదేవిటీ! ఈమెయిల్ అడ్రస్సు ఇవ్వలేదు... డీ.టి.పీ చేయించి, పోస్టులో మాత్రమే పంప మన్నారు." అడిగాడు అసహనంగా.

"ఇదే మంచి పద్ధతి సార్! న్యాయ నిర్ణేతలకి కథలు నేరుగా ఇచ్చే యొచ్చు. అదే ఈమొయిల్ అంటే, మళ్ళీ అన్ని కథలనీ ప్రింట్ అవుట్‌లు తీయించడం చేయాలి. ఎంత ఖర్చు చెప్పండీ?..." అన్నాడు పెద్ద లా పాయింట్ పట్టినట్టు.

"అందుకని, కథలు డీటీపీ చేయించి... కవరు కొని... బయట కు వెళ్ళి పోస్టు లేదా కొరియర్ చేయాలన్నమాట. ఇదో రకంగా, కొరియర్ సంస్థలని బాగుచేయ డమే!" అన్నాడు కాస్త ఘాటుగా.

"ఔననుకోండీ..." అన్నాడు ఆముదం మొహంతో, చిన్నగా వెర్రి నవ్వు నవ్వుతూ.

ఇంకో నిబంధన వైపు చూస్తూనే పళ్ళు నూరుతూ– "మళ్ళీ ఈ దరిద్రం కూడానా!" అని ఓ క్షణం పాటు ఆ నిబంధన వైపు చూసి–

"పోటీకి పంపే కథలతో పాటు, రెండు వందలరూపాయిలు ప్రవేశ రుసుం చెల్లించాలి. ముందుగా ఆన్‌లైన్ పే చేసి పేరు నమోదు చేసుకున్న తర్వాత, గడువు తేదీలోగా కథ పంపొచ్చు. అలా రుసుం చెల్లించిన మొదటి ముప్పయ్ మంది అదృష్టవంతులకీ... నేను వ్రాసిన 'గూట్లో గుండ్రాయి,ఏట్లో బండ్రాయి' నవల పంపబడుతుంది. దీనితో పాటు, మాకు నచ్చిన కథల్ని తీసుకుని సంకలనంగా వేసు కుంటాం లేదా చదివి యూట్యూబ్‌లో పెట్టు కుంటాం. దీనికి కూడా తప్పక అంగీకరించ వలసి ఉంటుందని గుర్తుపెట్టుకోవాలి" అని చదివి ఓ నిట్టూర్పు విడిచి... "ఏవీ అనుకో వద్దయ్యా పిల్లబాబు... ఈ పోటీకి నేను న్యాయ నిర్ణేతగా వ్యవహరించలేను." చెప్పాడు ఆ పేపర్ తిరిగి ఇచ్చేస్తూ.

"సరే సార్!" అంటూ దేభ్యపు ముఖంతో వెనుదిరిగాడు పిల్లబాబు.

నాల్రోజుల తర్వాత పిల్లబాబు ఫోన్ చేసి, "పత్రిక చూసారా సార్! ప్రముఖ హాస్య రచయిత్రి అరసుకుమారిగారు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. రంగుల్లో వచ్చిన పత్రికా ప్రకటన చూసారా?"అడిగాడు గర్వంగా.

"అలాగా! మంచిదే. ఉండు ఇంకా నేను పత్రిక చూడలేదు!" అని టీపాయ్ మీద ఉన్న గులకరాయ్ పత్రిక తీసి... ఆ కథల పోటీ ప్రకటన చూస్తూనే పెద్దగా నవ్వేసాడు మధు.

"ఎందుకు సార్ అలా నవ్వుతున్నారు?" అడిగాడు పిల్లబాబు అయోమయంగా.


"నేను చూసాను. మీ పత్రికా ప్రకటన మీరు చూసారా? అపస్మారక కథల పోటీ అని వేసా రేవిటీ?" అడిగాడు మరోసారి నవ్వేస్తూ.


"అవును సార్! పొరపాటుగా పడింది. మా నాన్న పేరు మణప్ప! మేం నమ్మే ఓ బాబా గారు, మణి కలిసి రాదని చెప్పారు. దాంతో ఆయన పేరులోని మణిని తీసేసి, ఒట్టి 'అప్ప' గా పేరు మార్చుకున్నారు. నేను డీ.టీ.పి వాడికి 'అప్ప' స్మారక కథలపోటీ అని హెడ్డింగు పెట్ట మన్నాను. కానీ ఆ దరిద్రుడు, ప కింద ప ఒత్తు లేపేసి, 'అప'ని స్మారకతో కలిపేసి అప స్మారక కథలపోటీ చేసి పారేసాడు" చెప్పాడు బేలగా.


"పోనీలేవయ్యా! సరిగ్గా పోటీకి తగ్గ పేరే కుదిరింది!" అని ఫోన్ పెట్టేసాడు మధు.




# లోగుట్టు



ఓ సూర్యుడి తాపానికి ఇక్కడ మేమే నిర్జీవమై పోతుంటే నువ్వో నీటి కోసం ఏకంగా అక్కడి నుండి ఇక్కడికి వచ్చేసావా!


ఎమ్మెల్యే గారి నుంచి సిఫార్సు తెచ్చారండీ!.. వేడి వేడిగా ఉండే పదార్థాలే భిక్షమెయ్యాలని..
nagisetty..
9849434550


ఆ గవర్నమెంట్ ఆఫీసులో ఓ అబ్బాయి పెద్ద లంచగొండిట అతనికి మన అమ్మాయినిస్తే సుఖపడుతుందేమో కదండీ!
గాంధీ


చూశారూ.. బోడి గొప్ప!! క్వినోవా రైసు తలంబ్రాలు.! బాస్మతి రైసు అక్షింతలూను!!
సాయి రైస్ మిల్లర్ వారి పెళ్ళి సందడి
చక్రవర్తి


ఈసి ఆషాఢం లో మనల్ని ఎవ్వరూ వేరు చేయలేరు మా ఆవిడ వాళ్ళ పుట్టింటి వద్ద... నువ్ - మీ పుట్టింటి వద్ద ఉన్నారుగా...!!


మీ ప్రభుత్వానికి పట్టాలు కు అప్లై చేసుకుంటే పడుకోవడానికి ఈ పట్టా ఇచ్చారు సార్ ఏమిటిది అన్యాయం కాకపోతే ?
COMPLAINT CELL

ISO 9001:2015

NAAC 'A' GRADE CYCLE3

# K.B.N.COLLEGE

## (AUTONOMOUS)

(Sponsored by S.K.P.V.V. Hindu High Schools' Committee) Kothapeta, Vijayawada - 520 001.

A College with Potential for Excellence (CPE), 3.5 Star Rating in Innovations & Start-Ups by MoE, Recognized as Band PERFORMER in ARIIA by Ministry of Education, Govt. of India.

**100% PLACEMENT**

2f & 12B Status AUTONOMUS

NAAC 92nd Rank (2017)

MHRD Government of India — CPE College with Potential for Excellence

ARIIA — Band PERFORMER General(Non-Technical)

INSTITUTION'S INNOVATION COUNCIL (Ministry of Education Initiative) — Recognized Institution

ISO 9001:2015 — Certified Institution

nirf — 92nd Rank (2017)



## Our Recruiters

Google, WIPRO, TATA CONSULTANCY SERVICES, Tech Mahindra (IT Services and Telecom Solutions), Infosys, L&T, BYJU'S, SBI, accenture (High performance. Delivered.), Mahindra Satyam, Cognizant, HGS, HDFC BANK (We understand your world), ICICI Bank, OPTIMUS, LIC, Divis Laboratories Ltd., muthoot FINCORP, DigiColl, BLUE LOTUS

## Facilities

| | |
|---|---|
| Digital & Virtual Class Rooms | Free Health Care Centre |
| Well Equipped Laboratories | Sports & Games |
| Learning Management System | Red Ribbon Club |
| Digital Library | Dramatic Association |
| Research& Development Cell | State of Art Laboratories |
| R.O Water Plant | Career Guidance & Placement Cell |
| Indoor & Outdoor Stadiums | Internship Programmes |
| Cultural & Literary Clubs | Industrial Tours |
| National Service Scheme(NSS) | Diploma Programmes |
| National Cadet Corps (NCC) | Certificate Courses |
| In Campus Hostel & Canteen | Pragna |
| Elegant Cafeteria | |

**Hostel Fecility Girls& Boys**

**For Details &**

9182907747



**An Autonomous College in the Jurisdiction of Krishna University - Machilipatnam**

**U.G Programmes offered for the Academic Year 2023-2024**

| S.No | Opted Programme as Single Major |
|---|---|
| 1. | B.C.A Honours |
| 2. | B.A Honours (Political Science) |
| 3. | B.Com Honours (Computer Applications) |
| 4. | B.Com Honours (General) |
| 5. | B.Com Honours (Logistics) |
| 6. | B.Com Honours (Tax Procedures & Practice) |
| 7. | B.B.A Honours (Business Analytics) |
| 8. | B.B.A Honours |
| 9. | B.Sc Honours (Artificial Intelligence) |
| 10. | B.Sc Honours (Data Science) |
| 11. | B.Sc Honours (Chemistry) |
| 12. | B.Sc Honours (Computer Science) |
| 13. | B.Sc Honours (Electronics) |
| 14. | B.Sc Honours (Internet of Things) |
| 15. | B.Sc Honours (Mathematics) |
| 16. | B.Sc Honours (Physics) |
| 17. | B.Sc Honours (Statistics) |
| 18. | B.Sc Honours (Biotechnology) |
| 19. | B.Sc Honours (Microbiology) |
| 20. | B.Voc Honours (Software Development) |

## Why 'KBN'?

Kakaraparti Bhavanarayana College is a vivacious outcome of a century old renowned charitable organization, S.K.P.V.V. Hindu High Schools Society with 'Tejaswina Vadheethamasthu' as its motto. To meet the needs of the Local, National and Global, the college is offering **16 UG** and **4 PG** Programmes with innovative and collaborative teaching.

**INTERMEDIATE**

M.P.C
BI.P.C
C.E.C
M.E.C
C.S.E
A&T

**POST GRADUATE**

MBA
MCA
M.Sc. Organic Chemistry
M.Sc. Analytical Chemistry
M.Sc. Data Science



N.Pavani Swetha
230411143675
96.95 percentile

**NEET 2023 లో**
అత్యధిక మార్కులతో పాటు
Medical Seats సాధించబోతున్న
మా K.B.N SHINE విద్యార్థినిలు



D.R.J.Christiyana
230411324244
90.33 percentile

**Admissions**
**0866-2565679**




# KBN SHINE


## Centre for-IIT,JEE,EAMCET

- ✦ Extraordinary Coaching
- ✦ Guest faculty from IITs
- ✦ Longterm Classes for NEET 2024
- ✦ A/C for all Classes

పోటీ ప్రపంచంలో నిలబడాలంటే...
అకుంఠిత దీక్ష, అంకితభావం అవసరం! అది...
**KBN SHINE తోనే సాధ్యం!**

**For Admissions Contact:**
**8142496935,7989416838,9347359554,7842169799**

# అనుభవ శూన్యుడు



ప్రతాప వెంకట సుబ్బారాయుడు,
9393981918

**"నీ గురించి చెప్పు?" ఆన్ బెంచ్ సొల్యూషన్స్ ఎం. డి. పాతికేళ్ళ జె.జీ.ప్రశ్నించాడు.**

**"డిసిప్లీన్డ్, ప్రిన్సిపుల్డ్, వర్క్ మైండెడ్... ఇంతకు ముందు చేసిన సంస్థల్లో మంచి పేరు సంపాదించుకున్నాను." చెప్పాడు ఇరవై రెండేళ్ళ ఆంటోనీ.**

"కానీ మాక్కావలసింది నీలాంటి వాళ్ళు కాదు... నెక్ట్స్..."

అతణ్ని – "ఇక నువ్వెళ్ళొచ్చు!" అని డైరెక్టుగానే తెలియజేశాడు.

అది వినంగానే తలుపు దగ్గరున్న అటెండర్ టిప్పురావు బయట ఉన్న వాళ్ళలోంచి మరో కేండిడేట్‌ను పంపించాడు.

"నీ పేరు?"

"అక్బర్"

"నీ గురించి చెప్పు!"

"చదువులో ఫస్ట్. పనంటే ప్రాణం. ఆఫీసుకు సూర్యోదయానికన్నా ముందే వస్తాను. సూర్యాస్తమయం తర్వాత ఎప్పటికో రాత్రికి ఇంటికి వెళతాను. సంస్థ ఉన్నతిలో మేజర్ కంట్రీబ్యూషన్ నాదుంటుందని టేబుల్ గుద్ది మరీ చెప్పగలను!" ముక్కు మీదున్న కళ్ళజోడును సవ రించుకుంటూ చెప్పాడు.

"మా సంస్థకు నీలాంటివాళ్ళ అవసరం లేదు... సారీ నెక్ట్స్!..."

బయట ఉన్న వాళ్ళలో అమర్ అనే యువకుడు, లోపలి నుండి వస్తున్న వాళ్ళ ద్వారా... "ఇంటర్వ్యూ ఎలా జరుగుతోందో అడిగి తెలుసుకుంటూ, మనసులో తగిన ప్రణాళికలేసుకుంటున్నాడు.

'ఏ సంస్థకెళ్ళినా ఎంత గొడ్డు చాకిరీ చేస్తావు? అంకెల్లో మా సంస్థ ఎదగడానికి నీ శారీరక, మానసిక బలాన్ని ఎలా పునాదిగా పరుస్తావు? మాకెలా పూర్తిగా దాసోహమవుతావు? అన్న రొటీన్ సినేరియో తప్ప అస్సలు ఛేంజ్ ఉండదు. ఇక్కడేంటో సమ్ థింగ్ డిఫరెంట్‌గా ఉంది అనుకుంటుండగా... టిప్పురావు అతడి పేరు పిలిచి... లోపలికి పంపించాడు.

జె. జీ, తనలాగే డ్రెసప్ అయి నిలువెల్లా నిర్లక్ష్యం ద్యోతకమవుతున్న అమర్‌ని చూసి శాటిస్‌ఫై అయి–

"కూర్చో!" అన్నాడు.

అమర్ సీటును తనకు కంఫర్టబుల్‌గా ఉండేట్టు జరుపుకొని, కాలు మీద కాలు వేసుకొని కూర్చున్నాడు.

"నీ గురించి నువ్వు చెప్పు!"

"నేను హిపోక్రసీ లేకుండా టోటల్‌గా ఓపెన్ అవ్వొచ్చుగా!" అడిగాడు.


"ఎస్! ఇంప్రెస్డ్!"

"నాకు జాబ్ చేసి డబ్బు సంపాదించి తీరాలన్న భయంకరమైన సినిమా కష్టాలేం లేవు... నిజానికి జాబ్ లేకపోయినా నో వర్రీస్... ఆఫీసంటే ఓ నాటక వేదిక. ఉద్యోగులు నటులు. వాళ్ళు బాస్ వద్ద ఒంగి ఒంగి, నంగి నంగిగా, కొలీగ్స్ దగ్గర బ్లడ్ రిలేషన్ కన్నా ఎక్కువగా, కస్టమర్స్, విజిటర్స్‌తో వెల్ విషర్స్‌లా యాక్ట్ చేస్తారు... వాళ్ళ పర్ఫార్మెన్స్ కు ఉద్యోగరత్న, కార్మికవజ్రం కాదు, ఆస్కార్ లెవెల్ అవార్డ్స్ ఇవ్వాలి... ప్రమోషన్ రాకపోతే, ఇంక్రిమెంట్ ఇవ్వకపోతే, లీవ్ శాంక్షన్ చెయ్యకపోతే ఉద్యోగి పాత్రలోని అసలు వ్యక్తి బయటపడ తాడు. అలా నటించడం చిరాకు. ఉద్యోగమంటే పనిచెయ్యాలి, కాబట్టి నాకు తోచినప్పుడు చేస్తా! యాక్షన్ చేయడం నా వల్ల కాదు. ఐ విల్ బికమే ట్రూ ఎంప్లాయి! ఇఫ్ ఐ గెట్ జాబ్..." ఆగాడు.

జె.జి. లేచి నుంచొని చప్పట్లు కొట్టాడు.

"ఐ లైక్ యువర్ జెన్యునిటీ! నీకు జాబ్ ఆఫర్ చేస్తున్నాను. పది నిముషాల్లో ఆఫర్ లెటర్ నీ చేతుల్లో ఉంటుంది... జస్ట్ కాజువల్‌గా ఒక లాస్ట్ క్వశ్చన్. ఆఫీసుల్లో పాలిటిక్స్‌పై నీ అభి ప్రాయం?"

"దేశాలనే పాలిటిక్స్ నడిపిస్తున్నాయి. అసలు పేపర్లున్నది...మనం చదువుతున్నదీ వాటికోసమే కదా! కానీ, ఆఫీసులో రాజకీయాలు జరుగు తాయని గగ్గోలు పెడతారు. రాజకీయాల్లోనూ, ఆఫీసుల్లోను లీడర్లుంటారని మర్చిపోకూడదు.



ఐ ఎంజాయ్ ఆఫీస్ పాలిటిక్స్!"

"ఐ అప్రీషియేట్ యు. మాతో నువ్వు అసోసియేట్ అవబోతున్నదుకు హాప్పీగా ఉంది" అని లేచాడు జె.జీ.

కరచాలనం చేసి బయటకు నడిచాడు అమర్.

✦✦✦

జె.జీ.గా పిలవబడే జిన్నారావు గుత్తుల, తండ్రి జి.జీ.గా పేరొందిన గన్నారావు గుత్తుల... తనకు అరవై ఏళ్ళ వయసు వచ్చిందని, కొడుకు బిజినెస్‌లో అస్సలు ఇంట్రస్ట్ చూపించడం లేదని, ఒకరోజు పిలిచి–

"చూడు జిన్నా! నేను కుర్రాడిగా ఉన్నప్పుడు అష్టకష్టాలు పడ్డాను. ఎన్నో ఉద్యోగాలు చేశాను. అయినా సుఖం, సంతోషం ఉండేది కాదు. ఇక లాభం లేదని, నా కాళ్ళ మీద నేను నిలబడి, నా చేతుల్తో నేను పనిచేయాలని సొంతంగా బిజినెస్ పెట్టాను. ఆరంభంలో ఎన్నో ఒడిదుడుకులు, కుదుపులు. మొక్కవోని సంకల్పంతో నేను నిలదొక్కుకొని, సంస్థను నిలబెట్టాను. నువ్వు పుట్టి నీకు ఊహ తెలిసేటప్పటికి వ్యాపారం ఒక లెవెల్‌కు చేరింది. అందువల్ల నా కష్టం నువ్వు ఎరగవు. బహుశా అందుకే అనుకుంటా నువ్వు పనీపాట లేకుండా బేఫికర్గా తిరుగుతుంటావు. నేను పెద్దవాడినైపోతున్నాను. నువ్వు నా వారసుడివి. బాధ్యత తీసుకోవలసినవాడివి... అందుకని ఇక నుండి వ్యాపార బాధ్యతను నీకు అప్పగిద్దామనుకుంటున్నాను."

"నాకేం అభ్యంతరం లేదు డాడీ! కాకపోతే నువ్వేసిన రోడ్డుపై ప్రయాణించలేను. నేను యూత్ ప్రతినిధిని. కొత్త ఆలోచనలతో ముందుకు సాగి, వ్యాపారాన్ని విస్తృతం చేస్తానంటే మీరు ఒప్పుకోరు. అందుకే నేను అందులో ఇన్వాల్వ్ అవను!" అన్నాడు కరాకండిగ.


జి.జీ. ఒకమారు జె.జీ.వంక సూటిగా చూసి– "సరే, రేపట్నుంచి ఆరునెలల పాటు నువ్వు సంస్థను చూసుకో. నేనసలు ఆవైపు రాను, పట్టించుకోను. నెల తర్వాత బిజినెస్‌లో ఛేంజ్ చూపించాలి! నిన్ను



నువ్వు నిరూపించుకోవాలి. ఓకేనా?" అన్నాడు.

"ఓ కే, మై స్వీట్ డాడీ!..." అని జి.జీ.ని హగ్ చేసుకొని... ఆ మరుసటిరోజు సంస్థలో అడుగు పెట్టాడు.

సంస్థలో తనకు కావలసిన వాళ్ళను రిక్రూట్ చేసుకోవాలనుకున్నాడు... అందులో భాగమే ఇంటర్వ్యూ... అమర్ సెలక్టవడం.




✦✦✦

అమర్ ఆఫీసులో చేరాడు.

"నువ్వు ఆఫీసులో చేరి... రెండునెల్లవుతోంది. ఆఫీసు ప్లెజెంట్‌గా ఉంటోంది... ఇంతకు ముందు కుర్చీల్లో యంత్రాలున్నట్టు ఉండేవారు. అంతా నిశ్శబ్దం, స్తబ్ధం. ఇప్పుడు ఫ్రెండ్లీ ఎట్మాస్ఫియర్‌తో హెల్తీగా ఉంది... అందరూ జాలీగా పనిని కష్టంగా కాకుండా ఇష్టంగా చేస్తున్నారు. దిసీజ్ వాటైవాంట్! యంగర్ జనరేషన్‌ను మా నాన్న లాంటి ఓల్డ్ పీపుల్ అర్థం చేసుకోరు... దిసీజ్ రైట్ టైం. ఇంతకీ నాకు నువ్వేమన్నా చెప్ప దలచుకున్నావా?"

"అవును జె.జీ! ఏజ్డ్ అకౌంట్స్ హెడ్‌కి రిటైర్మెంట్ ఇచ్చి... సాఫ్ట్‌వేర్ తెలిసిన కొత్త కుర్రాణ్ని హైర్ చేసుకుందాం. అకౌంట్స్ ఈజీ చేస్తాడు. ఆయన టేబుల్ దగ్గర టైం చాలా వేస్టవుతోంది... సమయమూ, టైమూ రెండూ అంకెలతో కూడుకున్నవే, విలువైనవే!"

"అవును అమర్! నాకెందుకో ఈ ఆలోచన రాలేదు. మనం చాలా మార్పులు చెయ్యాలి!... అది మా నాన్న కోరిక కూడా! కాని ఆయన నాన్నకు బాగా కావలసినవాడు, ఎప్పటినుండో ఉంటున్నాడు...సిన్సియర్... డాడీ ఫీలవుతాడేమో?"

"కొత్త అంటే మార్పు. అస్సలు ఆలోచించ కూడదు. మీ నాన్నలా మీరు కూడానా!?"

"అవున్నిజమే!"

✦✦✦

తర్వాత్తర్వాత పాత నీరు పోయి... కొత్త నీరొచ్చింది.

ఆఫీసులో పని పక్కన పెట్టి గాసిప్స్ చెప్పుకుంటున్నారు... అయినదానికి కానిదానికి పార్టీలు చేసుకోవడం, ఒకళ్ళకొకళ్ళు మస్కా కొట్టుకోవడం, కుర్రజంటలు లైన్లేసుకోవడం ఎక్కువైపోయాయి.

ఆరునెల్ల సమయం గడిచిపోయింది.


జి.జీ. ఆఫీసుకొచ్చాడు. ఎవరెస్టు నుండి కంపెనీ గ్రోత్ గ్రాఫ్ నేలకు చేరి... త్రాచులా పాకడం గమనించాడు.

"జె.జీ.నీ నుండి నేనిదే ఎక్స్‌పెక్ట్ చేశాను. అనుకున్నదే జరిగింది. సరిగ్గా ఈ బిజినెస్ ప్రారంభించడానికి ముందు నేనే స్థితిలో ఉన్నానో నువ్వూ ఇప్పుడు అలాగే నడిరోడ్డు మీద ఉన్నావు. ఇలా జరుగుతుందనే, నేను వెనకేసుకున్న డబ్బుతో అమ్మా, నేను హోమ్ ఫర్ ది ఏజ్డ్ కి వెళ్ళిపోతున్నాం. ఇక నీ సంగతి నువ్వు చూసుకో!" అని వెళ్ళిపోయాడు.

ఆ వెంటనే రిజిగ్నేషన్ పేపర్ జె.జీ.చేతిలో పెట్టి అమర్ వెళ్ళిపోయాడు.

'ఒక్కోసారి ఫెయిల్యూర్స్ వస్తాయి దానికే కుంగిపోతే ఎలా? నాన్న కూడా మొదట్లో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని చెప్పలేదూ. మన మీద మనకు నమ్మకం ఉండాలి' అనుభవ రాహిత్యం అన్నది ఇంకా అనుభవంలోకి రాక మనసులో అనుకుంటున్నాడు జె.జీ.

బయట చీకటి పడింది. ఆ ఆఫీసులో లైట్లు వెలగలేదు. కరెంటు పోయిందో... డబ్బు కట్టలేదని లైన్ కట్ చేశారో మరి.




అనుమతి
DAYAKAR
?
ఖైదీ నెం 777ని చూశారా?
నేను అతన్ని బయటకు పంపించాను సార్
బయటకు పంపించరా?
మీకోసం సిగరెట్ కొనడానికి అనుమతి అడిగితేనూ....
నో!...షిట్ వాడు నిన్ను మోసం చేశాడు!
అంటే... మీకు సిగరెట్ తాగే అలవాటు లేదా సార్!!??

# భైరవ ప్రహసనం



వీరేశ్వరరావు మూల,
9494746228

**ఆ రోజు ఆదివారం. ప్రశాంతంగా కూర్చుని చాగంటి సోమయాజులు గారి– 'బూర్జువా కుక్క' కథ చదువుకుంటున్నా.**

**అప్పుడే భార్య వచ్చి– అపార్ట్‌మెంట్ వాసుల సమావేశం ఉందని, నన్ను హాజరు కావాలని చెప్పింది.**

వైభవ్ టవర్స్‌లో ఐదు అంతస్థులు ఉన్నాయి. ఒకో అంతస్థులో ఐదు 2బిహెచ్ కె లు. నేను ఉండేది 202 లో. వైభవ్ టవర్స్ ప్రెసిడెంట్ వామనరావు. ఏదో పనికిరాని విషయాన్ని సాగదీసి ఆదివారం మొత్తం నమిలేస్తాడు. ఈ సారి ఏం చెత్త టాపిక్ పెట్టాడో అనుకుంటూనే బయలుదేరాను.

✦✦✦

నేను వెళ్ళే సరికి వామనరావు పెట్ ల పెంపకం, జాగ్రత్తలు గురించి ఉపన్యాసం ఇస్తున్నాడు.

303లో ఉన్న షబ్నం, 102లో ఉన్న రంగారావు, గట్టిగా వాదించు కుంటున్నారు. ఏమిటా అని అటు దృష్టి పెట్టాను.

రంగారావు కొన్నాళ్ళు మిలటరీలో ఉండి, తరువాత బ్యాంక్‌లో చేరి మేనేజర్‌గా రిటైరయ్యాడు.

విషయం ఏమిటంటే షబ్నం గారి కుక్క పిల్ల లూసీ, రంగారావు కారు వెనక టైర్‌ని తన మూత్రంతో పవిత్రం చేసిందట!

"లూసి ముండ నా కారు టైర్‌ని తగలేసింది!" ఆవేశ పడ్డాడు రంగారావు.

"నా లూసీని ముండ, గిండ అనడానికి వీల్లేదు. దాని మనోభావాలు దెబ్బ తింటాయి!"అంది షబ్నం.

"కుక్క ముండకి మనోభావాలేమిటీ?" హేళనగా అన్నాడు రంగా రావు.

"నా లూసిని అంటే ఊరుకునేది లేదు... జీవ కారుణ్య సంఘం వాళ్ళకి ఫిర్యాదు చేస్తాను!" తీవ్ర స్వరంతో షబ్నం చెప్పింది.

చిలికి చిలికి గాలి వాన అయేట్టు ఉందని వామనరావు గ్రహించి–

"చూడండి! వైభవ్‌టవర్స్‌లో ఉన్న వాళ్ళు కుటుంబ సభ్యుల్లా వైభవంగా ఉండాలి. చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకోండి. పెంపుడు జంతువుల విషయంలో శ్రద్ధ వహించండి." అని...

"ప్రతి నెల మొదటి వారంలో మెయింటినెన్స్‌కి అపార్ట్‌మెంట్ వాసులు డబ్బులు కట్ట ప్రార్థన." అని సమావేశం ముగించాడు.

ప్రతీ సమావేశంలో ఈ విషయం మర్చిపోడు.

✦ ✦ ✦

నాకు వ్యక్తిగతంగా కుక్కలంటే చిరాకు. చిన్నప్పుడు అది ఒకసారి కరిచినంత పని చేసింది. అందుకే కుక్కలన్నా, వాటిని పెంచే వాళ్ళన్నా అదోరకం చిరాకు. నాలుగు వారాల తర్వాత మళ్ళీ వైభవ్ టవర్స్ వాసుల సమావేశంకు పిలుపు వచ్చింది.

ఒకోసారి వామనరావు కర్ర విరక్కుండా పాము చావకుండా చేసి, సమావేశ ఫలితం ఏమిటంటే మళ్ళీ సమావేశం ఎప్పుడు పెట్టుకోవాలని అని నిర్ణయం తీసుకోవడం లాంటివి చేస్తుంటాడు.

✦✦✦

"అసలు మన టవర్స్‌లో సెక్యూరిటి ఉందా ?" ఆవేశంగా అడిగాడు రంగారావు.

"లేక పోవషం ఏమిటి? మొన్న రాత్రి నన్ను ఆపేషారు కషా?" మధ్యలో దూరాడు 405లో ఉన్న తాగుబోతు తాతారావు.

"నువ్వు ఆగరా తాత!" అని వామనరావు విసుక్కుని–

"మనకు సెక్యూరిటి పగలు షిఫ్ట్ ఒకడు, రాత్రి షిఫ్ట్ ఇంకొకడు ఉన్నారు." అని చెప్పాడు.


"సెక్యూరిటి ఉంటే ఇంత ఘోరం జరక్క పోను!"

"ఏం జరిగింది ?"

"నా జాన్..." అని మధ్యలో ఆగాడు రంగా రావు.

"జాన్ ఎవరు?" అడిగాను.

"ఆయనగారు పెంచుకుంటున్న జర్మన్ షెపర్డ్ డాగ్ పేరు!" చెప్పాడు సెక్రటరీ సత్యం.



"నిన్న మధ్యహ్నాం గేటు తీసేసి ఉండడంతో వీధి కుక్క అదే ఊర కుక్క మన టవర్స్‌లోకి రావడం, దానితో మా జాన్ రొమాన్స్ జరపడం జరిగిపోయింది. ఇది సెక్యూరిటి ఫెయిల్యూర్ వల్లే జరిగింది... సెక్యూరిటి ని తొలగించాలి."

"కుక్క రొమాన్స్ జరుపుకుంటే వీడికెందుకు బాధ ?" అన్నా చిన్న గొంతుతో.

వామనరావు నాకేసి గుర్రుగా చూసాడు.

రంగారావు అప్పటికే పదిమంది మద్దత్తు దార్లను కూడ గట్టుకుని సెక్యూరిటిని తొలగించే తీర్మానం ప్రవేశ పెట్టాడు.

"చూడండి!... ఇప్పటికిప్పుడు సెక్యూరిటీ మార్చాలంటే ఎలా?... ఏజెన్సీ వాళ్ళు ఒప్పుకోరు!" అన్నాడు వామనరావు.

"భద్రతా వైఫల్యం వల్లే నా జాన్ శీలం కోల్పోయింది!" అన్నాడు రంగారావు.

"నువ్వేదో శీలం కోల్పోయినట్టు ఏడుపెందుకు?" అన్నాను నేను.

నా మాటలు రంగారావు వినలేదు కాని వామనరావు కోపంగా చూసాడు.

డాక్ షండ్ (భూమికి సమాంతరంగా పెరిగే కుక్క జాతి) ను పెంచుకునే దమయంతి–

"ఒక కుక్క ఓనర్‌గా రంగారావుగారి బాధ అర్ధం చేసుకోగలను!" అంది.

"ఐతే నీ కుక్కని జాన్‌కి ఇచ్చి పెళ్ళి చెయ్యి!" 302 మన్మధరావు కామెంట్ చేసాడు.

"నోర్ముయ్!...నీకెం తెలుసు పెట్‌లు పెంచుకొనే వాళ్ళ బాధలు?!"

సెక్యూరిటి భీమ్‌సింగ్‌ని, ఆ రోజు ఏం జరిగింది అని అడిగాడు వామనరావు.

భీమ్‌సింగ్‌కి తెలుగు రాదు. హిందీలో మొదలు పెట్టాడు.

"వుస్ దిన్ మై చాయ్ పీనే కే లియే బాహర్ గయా. పతా నహి కై సే గుస్ గయా. అందర్ ఆనే కే బాద్ దేకే తే సబ్ కుచ్ హో గయా!" (ఆ రోజు టీ తాగడానికి బయటికి వెళ్ళాను. కుక్క ఎలా దూరిందో తెలియదు. లోపలికి వచ్చి చూస్తే అంత ఐపోయింది)

భీమ్‌సింగ్ చెప్పింది విని రంగారావు–

"నేను నమ్మను! వీడు నిద్ర పోతూ డ్యూటీ చేస్తున్నాడు". అన్నాడు ఆవేశంగా.






"నైట్ డ్యూటి సెక్యూరీటీ రావడం లేదా?" అడిగాడు వామనరావు.

"వాడు సెలవు పెట్టి గోవా పోయాడు తన లవర్‌తో!"

"ఇక్కడ టవర్స్‌లో నువ్వు సెక్యూరిటిగా ఉండకూడదని కమిటీ నిర్ణయం!... దానికి నువ్వేమంటావ్?"

భీమ్‌సింగ్ పూనకం వచ్చిన వాడిలా... లేచాడు.

"ఓవర్ టైమ్ ఇవ్వక పోయినా రెండు షిఫ్టులు చేస్తున్నా. మా ఏజెన్సీకి చెబితే కారణం లేకుండా ఉద్యోగం తీస్తే, మూడు నెలల జీతం ఇవ్వాలి. మరొక విషయం మా యూనియన్‌లో చెబితే మీ టవర్స్‌కి ఎవడూ సెక్యూరిటిగా రాడు. సమ్ జే?!" అని హిందిలో దులిపే సాడు.

వామనరావు నుదిటి మీద పట్టిన చెమట తుడుచుకుని– "సరే వెళ్ళు!" అన్నాడు.

"కహి దీప్ జలే, కహి దిల్" అని పాడు కుంటూ వెళ్ళి పోయాడు.

"కుక్కలంటూ... ఈ తొక్కలో మీటింగు లేమిటో... పది రోజుల్నుండి ప్లంబర్ గురించి అడిగితే దిక్కు లేదు!" అన్నాను పోకిరి మహేష్ బాబులా.

✦ ✦ ✦

తరువాత రెండు వారాలు మీటింగులు లేవు. మూడోవారం... వామనరావు మైక్‌లో ఎనౌన్స్‌మెంట్ ఇచ్చాడు.




" వైభవ్ టవర్స్ వాసులకు హెచ్చరిక. తప్పి పోయిన ఒక చిరుతపులి వైభవ్‌టవర్స్ పరి సరాలలో తిరుగుతోంది. మీరు సురక్షితంగా ఇంట్లో ఉండండి. పులి దొరికే వరకూ ఎవరూ బయటకు రావద్దు!" అని.

రంగారావుకీ మెసేజ్ చేసాను. జాగ్రత్త అని.

"ఏం చెయ్యను వెంకట్?... జాన్ బయట ఉండి పోయింది. నేను లోపలుండి పోయాను. బయటికి వెడితే పులి ఎక్కడ మీద పడుతుందో నని భయం!" అని తిరిగి మెసేజ్ పెట్టాడు.

తరువాత తెలిసింది ఏమిటంటే చిరుత పులి జాన్‌ని కరిచి ఏటో పోయింది.

రంగారావు డీలా పడిపోయాడు. చిరుత పులిని అటవీశాఖ వాళ్ళు పట్టుకున్నాక... అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

జాన్‌ని వెటనరీ డాక్టర్‌కి చూపించాడు.

జాన్ రెండురోజుల తర్వాత వైభవ్ టవర్స్‌ని వదిలేసి పరలోకానికి వెళ్ళిపోయింది. దాంతో రంగారావు మునిసిపాలిటి మీద, అటవీ శాఖ మీద కేసు వేసాడు.

ఒక లాయర్ని పెట్టుకున్నాడు. కాపీ టూ సి.ఎమ్, కాపీ టూ పి.ఎమ్ పెట్టాడు.

✦ ✦ ✦

మరుసటి ఆదివారం వామనరావు మళ్ళీ మీటింగ్‌కి పిలిచాడు.

అక్కడందరూ రంగారావుని పరామర్శిం చారు... కుక్క పోయినందుకు.

తాతారావు జాన్ మీద ఎలిజీ రాసాడు.

"జాన్... నీ మీద ఎలిజి,

నీకు కావాలి మాంసం కేజి.

దొంగల్ని పట్టుకోవాలంటే నీకు లేజి

నిన్ను చూస్తే నా మనసు గజి,బిజి!" అని.

ఆ తరువాత రంగారావు అన్నాడు.

"నాకిచ్చిన అపార్ట్‌మెంట్‌కి వాస్తు లేదు... అందుకే ఈ సమస్యలు!"

"అపార్ట్‌మెంట్‌లకు వాస్తు ఉండదు!..." అన్నాడు వామనరావు.

"కనీసం గోడలకి రంగైనా ఉంటుందా?" అంది షబ్బం.

"సెటైర్‌లు తర్వాత! ముఖ్యమైన విషయాలు చర్చిద్దాం!" అన్నాడు వామనరావు.

"అది మన వైభవ్‌టవర్స్ చరిత్రలో లేదు కదా!" అన్నాను నేను.

ఆ తరువాత అపార్టమెంట్ అమ్ముకుని రంగారావు ఎటో వెళ్ళి పోయాడు.

✦ ✦ ✦

ఐదేళ్ళ తర్వాత ఒక స్నేహితుడి గురించి లాయర్ హరి దగ్గరకి వెళ్ళాను.


మాటల సందర్భంలో తెలిసింది ఒక్క కేసుతోనే చిన్న ఇల్లు, కారు కొనుక్కున్నాడని.

"ఏమిటా కేస్?..." అడిగాను కూతూహలంగా.

"అదే నండి ఇది వరకు వైభవ్‌టవర్స్‌లో ఉండే రంగారావుగారి కేస్ !"

"ఆc !!!!"





# కొత్త పుస్తకం!



తెలుగు పాఠకులకు సుపరిచితులైన కార్టూనిస్టు గోపాలకృష్ణ. అందమైన బొమ్మలకు కేరాఫ్ అడ్రస్ గోపాలకృష్ణ కార్టూన్లు. సుమారు 200 కార్టూన్లతో ప్రముఖ కార్టూనిస్టు శ్రీ జయదేవ్‌గారు **'రాజలక్ష్మిజయదేవ్ కార్టూన్ అకాడమీ'** స్థాపించి, మొట్ట మొదటిగా ఈ పుస్తకాన్ని ప్రచురించారు. ఇందులో కార్టూన్లన్నీ మన పెదాల మీద నవ్వులు పూయిస్తాన్నది గ్యారంటీ!

హాస్యప్రియుల్ని తప్పకుండా అలరించే ఈ **'గోపాలకృష్ణ కార్టూన్లు'** అందరి దగ్గర ఉండాల్సిన పుస్తకం!

**పుస్తకం వెల: రూ.100/-లు మాత్రమే** (కొరియర్ చార్జీలు అదనం)

**ప్రతులకు: గోపాలకృష్ణ వెంట్ర** ఆర్టిస్ట్ & కార్టూనిస్టు, ఇంటి నెంబర్-4-156, కొప్పిశెట్టివారి వీధి,
**పెనుగొండ-534 320**. ప.గో జిల్లా. **ఫోన్: 9440490384**

# వంటమనిషి




కట్టా రాంబాబు,
9440140510


**ఈమధ్య మావారికి నా వంట అసలు నచ్చడం లేనట్టుంది. సరిగ్గా తినడంలేదు. ఎందుకు తినలేకపోతున్నారో నేను తిన్న తర్వాతే తెలిసేది. పప్పులో ఉప్పు తక్కువగా వుండటం... సాంబారులో కారం ఎక్కువగా వుండటం... కూరలు రుచీ, పచీ లేకుండా వుండటంతో ఆయనకేమిటి నాకే నచ్చడంలేదు. ఇదివరకు బాగానే వండేదాన్ని కానీ... ఇప్పుడు ఎందుకోగానీ సరిగ్గా కుదరడంలేదు.**

అందుకేనేమో మొన్న..."చూడు తాయారూ! నువ్వెక్కువగా అలసిపోతున్నట్టున్నావు!... ఇంక వంట జోలికి పోకు. వంటమనిషిని పెట్టుకుందాం!" అంటూ నా వంట తనకి నచ్చలేదని చెప్పకుండా సున్నితంగా చెప్పారు. నాకూ అదే మంచిదనిపించి 'సరే' అన్నాను.

"మా కొలీగ్ సుబ్బారావుకి చెబుతాను. వాళ్లావిడకు తెలుస్తాయి వీళ్ళ గురించి." అన్నారు ఆఫీసుకెళుతూ.

ఆ మర్నాడు మధ్యాహ్నం నేను టి.వి. చూస్తున్న సమయంలో కాలింగ్ బెల్ మోగితే వెళ్ళి తలుపు తీసాను.

ఎదురుగా సుమారు నలభై ఏళ్ళుండే ఒకావిడ నిలబడి వుంది.

"ఎవరమ్మా? ఎవరు కావాలి?" అనడిగాను.

"మీకు వంటమనిషి కావాలని సుబ్బారావుగారి పనిమనిషికి వాళ్లావిడ చెప్పారట. ఆవిడ నాకు చెప్పింది." అందామె.

లోపలికి రమ్మన్నాను.

వచ్చి నేను కూర్చున్న సోఫాకి కొంచెం దూరంలో నేలమీద కూర్చుంది. ఆమె దృష్టంతా టి.వి.లో వస్తున్న సీరియల్ మీదే వుంది.

"ఇంతకు ముందెక్కడైనా పనిచేసావా?" అడిగాను.

"లేదమ్మా! ఎక్కడా చేయలేదు. మీ ఇంట్లోనే మొదలు!" అందామె.

నాకాశ్చర్యం వేసింది... ఎక్కడా వంట చేయకుండా ఇక్కడకు రావడమేంటి!

"అసలు నీకు వంట చేయడం వచ్చా?" అనడిగాను.

"భలేవారే... ఆడదన్నాక వంట రాకుండా వుంటుందా ఏంటి? ఇంట్లో చేసుకోనూ..." గట్టిగా నవ్వి చెప్పింది.

"ఇంట్లో చేసుకుంటే మాత్రం అన్ని వంటలు వస్తాయా?"

"ఎందుకు రావండీ? నేనన్నీ చేస్తాను." అంది.

"ఏమొచ్చు నీకు?" అడిగాను.

"పప్పూ తోటకూరా...పప్పూ పాలకూరా...పప్పూ చుక్కకూరా..."

"ఆకుకూరలతో తప్ప కూరగాయలతో చేయలేవా?"

"ఎందుకు రావండీ? పప్పూ టమాటా...పప్పూ బీరకాయా...పప్పూ ఆనపకాయా...ఇంకా..."

"చాల్లే ఆపు! నీకు పప్పు కాంబినేషన్‌లో తప్ప ఇంకేం రానట్టుంది."

"ఎందుకు రావండి? అయినా పప్పు ఎంత బలమో మీకు తెలీదేంటి. పప్పులోనే ఎన్నో పోషక విలువలున్నాయన్నమాట. మా పిల్లలకు వాళ్ళ టీచర్లు చెప్పారంట."

"మీ పిల్లలేం చదువుతున్నారు?"

"పెద్దోడు తొమ్మిది, చిన్నోడు ఏడు. ఇద్దరూ హాస్టల్లోనే వుంటారు."

నాకప్పుడు అర్థమయ్యింది వాళ్ళు ఎందుకు హాస్టల్లో వుంటున్నారో.

"అన్నట్టు మీ ఆయనేం చేస్తుంటాడు?" అడిగాను.

"అతనో ముఠామేస్త్రి... తెల్లారి ఆరింటికల్లా ఇంట్లో టీ కూడా తాక్కుండా ఎల్లిపోతాడు. మధ్యాహ్నం బిరియానీ వుంటే గానీ ముద్ద దిగదు. మార్కెట్లోనే తినేత్తాడు. రాత్రొచ్చేటప్పుడు రెండు చపాతీలు తినేవత్తాడు."


"అయితే ఒక్కదానివే వండుకుంటున్నావన్నమాట."

"ఎలా వండుకుంటానమ్మా! అయ్యగారెప్పుడైనా వూరెళితే మీరొక్కరూ వండుకోగలరా చెప్పండి?"

"అంటే అసలు పొయ్యే వెలిగించవన్నమాట."

"ఇంక పొయ్యి వెలిగించడం ఎందుకమ్మా? మా ఇంటి కెదురుగానే చిన్న హోటలుంది. అక్కడ టిఫిన్ తినేస్తాను. ఇంక అన్నమంటారా





మా ఇంటి పక్కనే మా చెల్లెలుంటాది. అది వంట చేసుకుంటున్నప్పుడు నాలుగు గుప్పెళ్ళ బియ్యం దాని ఎసట్లో వేస్తాను. కూరలంటారా కర్రీ పాయింట్ కూడా దగ్గర్లో వుంది. అక్కడ నుంచి కూరలు తెచ్చుకుంటాను. అన్నీ రెండు పూటలకూ సరిపోతాయి.”

నాకు మతిపోయింది.

ఇంట్లో చెయ్యనామె మా ఇంట్లో ఎలా వంట చేయగలుగుతుంది. అదే అడిగానామెను.

“వంట చెయ్యడం ఏమైనా బ్రహ్మవిద్యా ఏమిటి? రోజూ మీరెలా చేస్తారో చెప్పండి అలా చేసేస్తాను. మీరెలాగూ అయిదారు వేలిస్తారనుకోండి. రోజూ ఓ గంట కష్టపడితే డబ్బులొస్తాయి. అలాగే వంట మనిషనే పేరొస్తుంది కదండీ.”

నాకు నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.

“రోజంతా ఏ పనీ చెయ్యకుండా ఎలా తోస్తుంది నీకు?”

“అదేంటమ్మా. అలా అంటారు. ఈ రోజుల్లో తోచకపోవడమేంటి చెప్పండి. ఉదయం నుంచి అర్థరాత్రి వరకు టీ.వీలో సీరియల్స్ వస్తుంటాయి కదా? వాటిని చూస్తూ వుంటే టైమే తెలియదనుకోండి. ఇంక వంటెలా చేస్తాను చెప్పండి.”

ఆ మాటలు నా చెంప మీద ఛెళ్ళుమని పించాయి.

నిజమే! నాకీమధ్య సీరియల్స్ పిచ్చి పట్టుకుంది. వంట మీద శ్రద్ధ పెట్టలేకపోతున్నాను. సీరియల్స్ మిస్సవుతానని కంగారుగా చేసేస్తున్నాను. ఎవరూ తినలేకపోతున్నాం. అప్పుడనిపించింది ఈ పిచ్చి తగ్గించుకుంటే శ్రీవారికి కడుపునిండా తిండి పెట్టొచ్చు కదా అనిపించి మళ్ళీ వంటమనిషి అవతారం ఎత్తాలని నిర్ణయించుకున్నాను.

# నేనేరుగ... నేనేరుగ!



సూర్య గండ్రకోట,
9666903960

**"చంపుతా నిన్ను..." అంటూ అరిచిన సోంబాబు అరుపును అప్పుడే నిద్రలోకి జారుకుంటున్న రాంబాయి విని, దిగ్గున మంచంమీద లేచి కూర్చుని– "అంత కాని పని ఏం చేశానని నన్ను చంపుతానంటున్నారు?" అనడిగింది.**

**దాంతో కలలోంచి బయటికొచ్చిన సోంబాబు–"నిన్ను కాదులే పడుకో!" అని విసుక్కున్నాడు.**

"నన్ను కాదా! మరెవత్తిని? దేన్నో ప్రేమించినట్లు నటించి మోసం చేసి ఇప్పుడు చంపేస్తానంటున్నారా?" ఏడుపు లంకించుకుంది.

అతడు కంగారు పడిపోయి– "ఓసి నీ అనుమానం తగలెయ్య!... నేనన్నది ఎవత్తినీ కాదే, గంటసేపట్నుంచి నిద్ర పోనీయకుండా సతాయిస్తున్న దోమనే!" అన్నాడు అనునయంగా.

ఆమెకు అది నిజమేననిపించింది.

"అవునండీ... అది నన్నూ నిద్ర పోనీయట్లేదు. ఎన్నో కాయిల్స్ వాడాం, రిపెల్లెంట్లు వాడాం, దోమతెరలు వాడాం, చివరికి అదేదో క్రీము గూడా వాడాం కదా! అయినా వీటి బెడద వదలట్లేదు!" అంది.

"అంతేనా?... ఓ బ్యాట్ పట్టుకుని ఈ దోమల్ని చంపటానికి నేను ఇల్లంతా ఎంత పరిగెత్తాను... ఆ పరిగెత్తేదేదో టెన్నిస్ కోర్ట్ లో పరిగెత్తి ఉంటే ఈపాటికి ఏ వింబుల్డన్నో, ఫ్రెంచి ఓపెనో గెలిచి ఉండేవాణ్ణి. మరిప్పుడేది దారి?" అనడంతో...

ఆమె– "దీనికి సమాధానం నేనెరుగ... నేనెరుగ... పోయి మున్సిపాలిటీ నడగండి!" అంది.

ఆ పని రేపు చేస్తానంటూ నిద్రకి ఉపక్రమించాడు సోంబాబు.

తర్వాత నిద్రలో నడుస్తున్నట్లుగానే పొద్దున్నే మున్సిపాలిటీ దగ్గర కెళ్ళాడు. అక్కడంతా భయంకరమైన కంపు.

కడుపులో తిప్పి వాంతి అయినంత పనైంది.


అయినా తమాయించుకుని– "ఏమిటయ్యా మున్సిపాలిటీ! ఆ పన్ను ఈ పన్ను అంటూ ఎన్నో పన్నులు మా దగ్గర ముక్కు పిండి బాగానే వసూలు చేస్తావు కదా? ఒక్క వీధి లైటు సరిగ్గా వెలగదు. మొన్నటికి మొన్న చీకట్లో నడుస్తూ ఓ దిక్కుమాలిన వీధికుక్క మీద కాలేస్తే, అది పిక్క పీకి పెట్టింది. డాక్టర్ దగ్గరికెళ్తే ఓ పది టెస్టులు రాసి, బొడ్డు చుట్టూ పద్నాలుగు ఇంజెక్షన్లు పొడిచి, నా నుంచి వసూలు చేసిన ఫీజుతో వాళ్ళబ్బాయికి నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ ఫీజు కట్టేశాడు. పోనీ రోడ్లైనా సరిగ్గా ఉన్నాయా అంటే అదీ లేదు. వర్షం వస్తే చాలు ఆ డ్రైనేజీ మూతలన్నీ తీసి ఉంచుతారు. నా స్కూటర్ ముందు చక్రం ఆ గుంటలో పడి, నేను బోర్లా పడి, ముందు పళ్ళన్నీ రాలిపోతే, కొత్త పళ్ళ సెట్టుకోసం ఫీజు కట్టేసరికి నా ముప్పైరెండు పళ్ళూ ఊడినంత పనైంది. ఇప్పుడేమో దోమలు!...రాత్రి ఇంట్లో నిద్ర పోనియ్యవు సరే, అరే... పగలు ఆఫీసులోనైనా ఒక కునుకు తీద్దామన్నా వీలు కాకుండా టేబుల్ కింద చేరి కుట్టి చంపుతుంటే ఇక నిద్రెలా పట్టి చస్తుంది?" అంటూ నిలదీశాడు.

దానికి మున్సిపాలిటీ ఒక 'మూసీ' నవ్వు నవ్వి– "బాబూ! మొన్ననే ఒక దోమల పొగ బండిని ఊరంతా తిప్పామే. అప్పుడేం చేస్తున్నావు? తలుపులన్నీ తెరుచుకుని ఉంటే ఆ పొగ మీ ఇల్లంతా నిండి, దోమల్ని చంపేది గదా!" అన్నాడు.

సోంబాబు కొద్దిగా తడబడి– "ఆ రోజు నేను ఊళ్ళో లేను, అయినా తలుపులన్నీ తెరిస్తే పొగ నిండుతుందో లేదో తెలీదు గానీ దోమలు మాత్రం సకుటుంబ సపరివార సమేతంగా ఇంట్లోకి దూరి తిష్ఠ వేయటం ఖాయం తెల్సా?" అన్నాడు.

"దానికి మేమేం చెయ్యగలం? నీ బాధ చెప్పుకోవటానికి నా దగ్గరికొచ్చావు... మరి నేనెవరికి చెప్పుకోవాలి నా బాధని? నువ్వు కట్టే పన్నుల్ని నా పళ్ళూడగొట్టిమరీ ప్రభుత్వం లాకెళ్తుంది. వాళ్ళేమైనా నిధులు విదిలిస్తే అవి మీ కోసమేగా ఖర్చు చేసేది... కాబట్టి ఈ విషయమై ఇంక నేనెరుగ... నేనెరుగ... రాష్ట్ర ప్రభుత్వాన్నడుగు!" అన్నాడు.

"ఔనా! అయితే సరే... ఆ ప్రభుత్వాన్నే నిలదీస్తా!... నాకేమన్నా భయమా?..." అంటూ



రాజధానికెళ్ళే రైలెక్కాడు.

అప్పటికి ఆఫీసులూ, కాలేజీలూ, స్కూళ్ళూ తెరిచే సమయం కావటంతో, సిటీ బస్సు ఎక్కటానికి పద్మవ్యూహంలోకి ప్రవేశించటానికి వెళ్ళిన నలుగురు పాండవుల్లా విఫలయత్నం చేసి, ఇక లాభం లేదనుకుని ఒక ఆటోవాణ్ణి కేకేశాడు.

వాడు జర్దా నములుతూ– "కిదర్ జానా?" అన్నాడు కళ్ళెగరేస్తూ.

అర్థంగాక అయోమయంగా చూడటంతో 'ఓహో! ఇది హైద్రాబాద్ కేసు కాదన్న మాట. మరీ మంచిది!' అనుకుని– "హెక్కడికెళ్ళాలి?" అనడిగాడు తుపుక్కున ఉమ్మేస్తూ.

ఆ ఉమ్మి తన మీద పడకుండా ఉండటానికి పక్కకి జరిగినా తుంపర్లని మాత్రం తప్పించుకోలేక పోయిన సోంబాబు చికాగ్గా మొహం పెట్టి– "రాష్ట్ర ప్రభుత్వం దగ్గరికి!" అన్నాడు.

"ఠీక్ హై! హెక్కు!" అంటూ అతన్నెక్కించుకుని, పట్నంలోని సందులూ గొందులూ, మెయిన్ రోడ్లూ ఫ్లై ఓవర్లూ, ఇన్నర్ రింగు రోడ్డూ, ఔటర్ రింగురోడ్డూ అన్నీ తిప్పి చివరికి "దో హజార్!" అంటూ చెయ్యి చాపాడు.

'హజార్' అంటే ఎంతో తెలుసుకుని బేజారైపోయి, చేసేది లేక రెండువేలూ సమర్పించుకుని లోపలికెళ్ళబోయాడు.

కానీ గేటు దగ్గరున్న వాచ్ మన్ అడ్డగించి–

"యాడికి అట్టా ఎల్లిపోతన్నావ్? ఇదేమైనా నీ అత్తగారిల్లా?" అనడిగాడు.

సోంబాబు బిత్తరపోయి– "రాష్ట్ర ప్రభుత్వాన్ని కలవాలి!" అన్నాడు.

"కుదరదు!" అన్నాడతను... చెవిలో అగ్గిపుల్లతో గెలుక్కుంటూ.

"చాలా దూరం నుంచి వచ్చా. కుదరదంటే ఎట్లా?" అన్నాడు.

దానికతడు– "ఐతే ఒక వంద కొట్టు!..." అన్నాడు.

"వంద కొడితే కుదురుతుందా?' వెటకారంగా అడిగాడు.

"ఓ... బేసుగ్గా కుదురుద్ది!" అని అతడనటంతో, ఇక వాదించి లాభం లేదనుకుని, వందిచ్చి, ముందుక్కదిలాడు.

"ఏంటి సంగతి ఇట్లా వచ్చావు?" అడిగింది రాష్ట్ర ప్రభుత్వం లోపలికొచ్చిన అతణ్ణి చూస్తూ.

"చాలా ఉంది సంగతి. ముందిది చెప్పు! నీకు ఓట్లేసి గెలిపించి నిన్నీ గద్దెనెక్కించింది నేనే గదా!... మరి నా బాగోగులు చూడటం నీ కనీస కర్తవ్యం కాదంటావా?" అని నిలదీశాడు.

"అవును! అయితే?"

"అయితే అంటావేంటయ్యా? మా ఊళ్ళో ఒక్కటంటే ఒక్క మౌలిక సదుపాయమన్నా కల్పించావా?... సరే పోనీలే నీకెన్నో పన్లుంటయ్యనుకుని ఊరుకున్నా. ఇప్పుడు ఇంట్లో గానీ ఆఫీసులోగానీ కంటినిండా నిద్రకూడా పోనీయకుండా దోమలు నన్ను కుట్టి కుట్టి చంపుతున్నై! మున్సిపాలిటీ నడిగితే నిన్నడగమన్నాడు. అందుకే తాడో పేడో తేల్చుకుందామని నీ దగ్గరికొచ్చా!" అన్నాడు ముక్కుపుటలెగరేస్తూ.

ఆ మాటలకు రాష్ట్ర ప్రభుత్వం పకపకా నవ్వింది.

అది చూసి సోంబాబు చికాకుగా మొహం పెట్టి– "ఎందుకానవ్వు?" అన్నాడు.



“నవ్వక ఏం చెయ్యమంటావు? అక్కడికేదో నువ్వొక్క డివే ఈ దోమల బాధ ఎదుర్కుంటున్నట్లు... ఓ... తెగ ఫీలైపోతున్నావు. నీ వాలకం చూస్తుంటే రోలు వెళ్ళి మద్దెలతో మొరపెట్టుకున్నట్లు అన్న మాట గుర్తుకొస్తోంది. ఒకపక్క అసెంబ్లీలో ప్రతిపక్షం వాళ్ళడిగే ప్రశ్నలే ఎదుర్కో లేక చస్తుంటే, కిందినుంచి దోమలు తెగ కుట్టేస్తుంటే ఆ బాధ నేనెవరికి చెప్పుకోవాలి?... అదేం చిత్రమోగానీ అవి వాళ్ళని మాత్రం కుట్టవు!... పోనీ వాళ్ళ ప్రశ్నలు పట్టించుకోకుండా ఒక కునుకు తీద్దామంటే అదీ కుదర నివ్వవు ఈ దోమలు. ఇదిగో ఇటు చూడు. ఈ పంచెమీద ఉన్న ఎర్రరంగు ఏదో డిజైన్ అనుకుంటున్నావు కదా. కాదు... అది దోమలు నన్ను కుడుతున్నప్పుడు నేను తొడ మీద కొట్టుకుంటే చచ్చిన దోమనుంచి వచ్చిన నా స్వంత రక్తం. అట్లా నేను తొడమీద కొట్టుకోగానే, అదేదో వాళ్ళ మీద నేను సవాలు విసిరాననుకుని ప్రతిపక్షం వాళ్ళు చేసిన రభస ఉంది చూశావూ... అది నేనెవరికి చెప్పుకోవాలి?

## ఈ నెల ‘దినం’



**ప్రపంచ జనాభా దినోత్సవం–జూలై 11**




“అయితే ఇప్పుడేమంటావు?”

“అనేదేముంది? నువ్వు కట్టే పన్నులన్నీ కేంద్రం నా మెడలు వంచి మరీ వసూలు చేసుకుపోతుంది. కాబట్టి ఈ విషయంలో నేనేమీ చెయ్య లేను... నా చేతుల్లో ఏమీ లేదు. కాబట్టి దీన్ని గూర్చి నేనెరుగ... నేనెరుగ... కేంద్రాన్ని అడుగు!” అంటూ చేతులెత్తేసింది.

“అంతేనంటావా? అయితే కేంద్రాన్నే నిలదీస్తా!” అంటూ లేచి సరా సరి దేశ రాజధానికెళ్ళే రైలెక్కి చచ్చీ చెడీ కేంద్రాన్ని కలిశాడు.

తన సమస్య గురించి నిలదీశాడు.

దానికి కేంద్రం తేలిగ్గా నవ్వేసి– “భలే వాడివే! నీనుంచి తప్పించుకో వటానికి మీ మున్సిపాలిటీ, రాష్ట్ర ప్రభుత్వమూ రెండూ నిన్ను తెలివిగా నా మీదకి ఉసిగొలిపాయి... నువ్వేమో అమాయకంగా వాళ్ళు చెప్పింది నమ్మేసి నా దగ్గరకొచ్చావు... తన కింద ఉన్న కొద్ది ఊళ్ళనుగూడా చూసుకోలేని మున్సిపాలిటీనీ... కొన్ని జిల్లాల్ని గూడా చూసుకోలేని రాష్ట్ర ప్రభుత్వాన్నీ వదిలేసి... కొన్ని వేల ఊళ్ళూ, ఎన్నో జిల్లాలున్న ఇన్ని రాష్ట్రాల్నీ చూసుకోవటమే కాకుండా విదేశాల్లో ఎన్నో పనులు చక్కబెడుతున్న నా దగ్గరికి రావటమేమిటి నీ పిచ్చి కాకపోతే? అయినా ఒకటి గుర్తుంచుకో! నువ్వు ఫిర్యాదు చేస్తున్నది ఎవరిమీదో తెల్సా?... నీ రక్త సంబంధీకుల మీద!”

“రక్త సంబంధీకులా? అదెవరు?” అడిగాడు.


“ఇంకెవరు, దోమలే!”

“దోమలా?” ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టాడు.

“అంతగా నోరు తెరవకు... దోమలు దూరిపోగలవు. వాటి వంట్లో వున్నది నీ నుంచి తాగిన నీ రక్తమే గదా!... కాబట్టి అవి నీకు రక్తసంబంధీకులన్నట్లేగదా. అదీగాక నీకున్నట్లే వాటికీ ప్రాణముంది... వాటికీ జీవించే హక్కు ఉంది. ఈ జీవులన్నిం టినీ సృష్టించింది ఆ దేవుడు. అన్ని జీవుల్లోనూ నేను ఉన్నానని దేవుడు చెప్పాడా లేదా?... జీవించటానికి నీకెంత హక్కుందో దానికీ అంతే హక్కు ఉంటుందిగదా!.. జీవహింస మహా పాపం అని మనకున్న అన్ని మత గ్రంథాలూ ఘోషిస్తున్నాయి.”

ఈ మాటలకి దిమ్మ తిరిగిపోయింది సోంబాబుకి.

ఎట్లాగో తేరుకుని– “మరి వాటి వల్ల వచ్చే రోగాలూ...” అంటూ నసిగాడు.



"దానికి జవాబు చెప్పాల్సింది నేను గాదు!"

"నువ్వుగాక మరింకెవరు?"

"ఆ దేవుడు!!"

"దేవుడా?"

"అవును మరి! ఆయన ఆజ్ఞ లేనిదే చీమైనా, దోమైనా కుట్టదు. అంటే నిన్ను కుట్టమని వాటిని నీ మీదకి ఉసి గొలిపింది దేవుడేగదా! కాబట్టి నీకు సంజాయిషీ చెప్పాల్సింది ఆ దేవుడే... నేను గాదు!!" అంటూ చేతులు దులుపుకుంది కేంద్రం.

ఆ లాజిక్కి సోంబాబు జుట్టు పీక్కుని– "అంటే నేనిప్పుడు దేవుణ్ణి కలవాలా?" అనడిగాడు.

"మరంతే గదా!"

"ఆయనెక్కడుంటాడు?"

"ఎక్కడ లేదు చెప్పు! చెట్టులో, పుట్టలో, గాలిలో, ధూళిలో, నీలో,నాలో అన్ని చోట్లా ఉంటాడాయన! సర్వాంతర్యామి గదా! 'ఇందుగలడందు లేడను సందేహము వలదు' అని వినలేదా?"

"అయితే ఈ స్తంభంలో గూడా ఉంటాడా?" అనడిగాడు పక్కనే ఉన్న స్తంభాన్ని చూపిస్తూ.

"ఉన్నాడంటే... దాన్ని పగలగొడతావాయేంటి?... ఎక్స్‌ట్రాలొద్దు! పో! పో!! ముక్కు మూసుకుని తపస్సు చెయ్యి. ఆయనే దిగి వస్తాడు. ఎట్లాగూ ఇక్కడిదాకా వచ్చావు, ఇంకొంచెం ముందుకెళ్ళావంటే హిమాలయాలొస్తాయి! అక్కడే ఏ గుహలోనో మఠమేసుకుని కూర్చో. వెళ్ళు."

"అంతేనంటావా? ఇక ఈ విషయంలో నువ్వేమీ..."

"ఈ విషయం గూర్చి నేనెరుగ... నేనెరుగ... దేవుణ్ణి అడుగు!" అంటూ బయటికి దారి చూపించాడు.

ఇక అక్కడ చేసేదేమీ లేక ఏమైనా సరే ఈ సంగతి తేల్చేయాలనుకుని హిమాలయాలకేసి నడిచాడు.

మార్గమధ్యంలో అతనికి సైన్యం అడ్డు తగిలి– "ఎక్కడికెళ్తున్నావు?" అనడిగింది.





అంతా వివరంగా చెప్పాడతడు.

అంతా విని– " ఓс... అలాగా! అయితే ఇదిగో ఇటుగా వెళ్ళు. అక్కడ మంచుకొండల మధ్య ఒక గుహ ఉంది. అందులో చేసుకో నీ తపస్సు!" అంది.

"మీరు చెప్పినవైపే ఎందుకెళ్ళాలి? ఏం... అటు వైపు వెళ్ళగూడదా?" అన్నాడు ఇంకోవైపు చూపిస్తూ పెడసరంగా.

"నిక్షేపంగా వెళ్ళు. కాకపోతే నేను చెప్పినట్లు ఇటువైపు వెళ్ళావనుకో అక్కడ దేవుడు నీ దగ్గరి కొస్తాడు. కాదూ కూడదని ఆ వైపు వెళ్ళావనుకో తీవ్రవాదులు నిన్ను ఏకంగా ఆ దేవుడి దగ్గరకే పంపిస్తారు. ఎటు వెళ్ళాలో నువ్వే తేల్చుకో!" అని సైన్యం అనటంతో అతడు గతుక్కుమని నాలిక్కరుచుకుని– "సరేలే!... నువ్వింతగా చెప్తున్నావు గాబట్టి ఇటే వెళ్తాలే!" అంటూ వెళ్ళి... అక్కడున్న ఒక గుహలో తపస్సు మొదలు



పెట్టాడు. ఆ తపస్సు అలా పదో, వందో, వెయ్యి సంవత్సరాలపాటు కొనసాగిందో ఏమో తెలీదుగానీ ఉన్నట్లుండి 'భాం" అని పెద్ద శబ్దం చేస్తూ దేవుడు ప్రత్యక్షమయ్యాడు.

ఆయన్ని చూసిన సంతోషంలో... మాట మరిచిపోయాడు.

"ఒరి నీ సంతోషం తగలెయ్య! తపస్సెందుకు చేస్తున్నావో చెప్పు! నాకింకా చాలామంది భక్తుల అప్పాయింట్‌మెంట్లు ఉన్నాయి!' అన్నాడాయన తొందరపెడుతూ.

"నీకు తెలీందేముంది స్వామీ నా బాధ!" అంటూ అంతా చెప్పుకొచ్చి... ఎవరికి నా సమస్య చెప్పినా 'కొత్త కోడల్ని పుట్టింటికి పంపించటానికి నేనెరగ... నేనెరగ... వాళ్ళ నడుగు... వీళ్లనడుగు...' అంటూ తిప్పే అత్తింటివాళ్ళలా తిప్పుతూ చివరికి నన్ను నీ దగ్గరికి పంపారు... నువ్వే చెప్పు! నన్నూ దోమనూ నువ్వే సృష్టించి, దాన్ని నా మీదకు ఉసిగొల్పటం ఏమైనా భావ్యంగా ఉందా?" అంటూ నిలేశాడు.


దానికాయన నవ్వి–

"నాయనా! అదంతా నీ ఖర్మ!!... పోయిన జన్మలో దాన్ని నువ్వు హింసించావు. ఇప్పుడు అది బదులు తీర్చుకుంటుంది ఈ విషయాన్ని నేను గీతలో చెప్పాను... వినలేదా?"

"ఆహా! వినకేం... మా ఘంటసాల ఆ శ్లోకాలు పాడారులే!"

"మరింక టైం వేస్టెందుకు? బయల్దేరు!" అన్నాడు స్వామి అంతా అయిపోయినట్లుగా.

"అది కాదు స్వామీ! పోయిన జన్మలో నేను




దాన్ని బాధ పెట్టానంటే, అంతక్రితం జన్మలో అది నన్నేదో చేసి వుండబట్టేగదా? మరి వచ్చే జన్మలో నాకూ దానిమీద ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఇస్తావా?"

"దోమ మీద బాగా కసిగా ఉన్నట్లుందే నీకు. మరిక వచ్చే జన్మదాకా ఎందుకు? నీకు చేతనైతే నిన్ను కుట్టిన దోమని ఏం చేసుకుంటావో చేసుకో. నీ కర్మని నువ్వు ఆచరించు. ఫలితం నాకు వదిలెయ్... నీ పాపం పుణ్యం సంగతి నేను చూసుకుంటా." అంటూ...

మళ్ళీ 'భాం' అని శబ్దం చేస్తూ పెద్ద వెలుగు వచ్చి మాయమై పోయాడు.

ఆ వెలుగు భరించలేక కళ్ళు మూసుకున్న అతడి బుగ్గ మీద ఒక దోమ అప్పుడే వాలి కుట్టసాగింది.

అప్రయత్నంగానే ఫేళ్ళున ఒక్కటిచ్చాడు.

ఆ దెబ్బ నుంచి అది తప్పించుకుందిగానీ అతడి దవడమాత్రం తద్దినం బూరెలా వాచి పోయింది.

"ఏం తప్పు చేశారని చెంపలు వాయించుకుంటున్నారు? మళ్ళీ మీ స్వప్న సుందరేనా?" అంటూ అతని భార్య అనుమానంతో పెద్దగా అరవటంతో...

మెలకువ వచ్చిన సోంబాబు వాచిన దవడ రుద్దుకుంటూ–

'స్వప్న సుందరా నా బొందా! అంతా కల!!' అంటూ గాఢంగా నిట్టూర్చి...

దోమనుంచి తప్పించుకోవటానికి తిరిగి దుప్పట్లోకి దూరి పోయాడు.

దోమ మాత్రం అతని చెవుల దగ్గర సంగీత కచేరీని తన కర్తవ్యమన్నట్లుగా కొన సాగించ సాగింది.



సాహితీకిరణం వారి బాల నాగయ్య స్మారక కథాసంపుటాల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన ***'గాండ్ల మిట్ట'*** పుస్తకానికి 15.6.23న హైదరాబాద్ శ్రీత్యాగరాయ గాన సభలో తిరుపతి రచయిత ***ఆర్.సి.కృష్ణస్వామి రాజు***కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ***డా.కె.వి.రమణాచారిగారు పురస్కారం అందజేశారు.*** ఈ కార్యక్రమంలో సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, నేటి నిజం సంపాదకులు బైస దేవదాసు, సాహితీ ప్రియులు పెద్దూరి వెంకటదాసు, వంశీ రామరాజు, ఎం.బాల గంగాధరయ్య, గుడిబండి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్లాన్ పచక్

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావ్ గొంతు సవరించుకుని- "హాస్పిటల్‌లో కాస్త నీరసంగా పడుకున్న శేఖరం, అందమైన నర్సు వచ్చి రాగానే, ఆమె వంక అదోలా చూస్తూ, ఆమెకి ఏదో సైగ చేయబోయాడు.



ఇంతలో ఆమె పక్కకి తిరిగి ఓ పెద్ద ఇంజక్షన్ తీసి ఇటు వైపుకి తిరిగింది. ఆమె చేతిలోని ఆ ఇంజక్షన్ చూస్తూనే కాస్త భయంగా... ఆమెని సిస్టర్ అని పిలిచి, ఇటు తిరిగి కళ్ళు మూసుకున్నాడు.

ఆమె ఇంజక్షన్ చేసి వెళ్ళిపోగానే... కుయ్యో మొర్రో అని మూలుగుతూ కళ్ళు తెరిచి చూశాడు.

ఎవరో వ్యక్తి అతనికి ఎదురుగా నించుని ఉన్నాడు.

అతన్ని చూస్తూనే ముఖం ప్రశ్నార్థకంగా పెట్టాడు.

ఇందాకటి నర్సు మళ్ళీ వచ్చి, "ఇతను ఇన్సూరెన్స్ కంపెనీ నుండి వచ్చిన ఏజెంట్ జలగారావ్ అట, మిమ్మల్ని కలవడానికి వచ్చాడు..." అంటూ చెప్పి వెళ్ళిపోయింది.

అతను శేఖరం వంక జాలిగా చూస్తూ...

'ఇప్పుడు మీకు ఎలా ఉంది? ఏవిటీ?' లాంటి రొటీన్ ప్రశ్నలు అవీ అడిగి పలకరించాక...

"అసలు ఏక్సిడెంట్ ఎలా జరిగిందీ?" అంటూ అడిగాడు.

దానికి శేఖరం కాస్త నెమ్మదిగా, అతను మామూలు వేగంలోనే వస్తుండగా... ఉన్నట్టుండి పిడుగు పడ్డట్టు దబ్‌మంటూ పెద్ద శబ్దంతో కారు ఎడమ టైరు పేలిందనీ... ఆలోచిస్తుండగానే, కారు వెళ్ళెళ్లి రోడ్డు పక్కనున్న చెట్టుకు గుద్దుకోవడంతో... తను బంతిలా ఎగిరి బయట పడ్డాననీ, అది చూసిన చుట్టుపక్కల వాళ్ళు, వెంటనే తనని ఆసుపత్రిలో జాయిన్ చేశారనీ..." కాస్త దిగాలు మొహంతో చెప్పాడు.

ఆ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఓ క్షణం ఆలోచించి...

"ధైర్యంగా ఉండాలనీ... వర్రీ అవ్వాల్సిన పని లేదనీ... ఇన్సూరెన్స్ వెంటనే వస్తుందనీ..." చెప్పాడు.

తర్వాత ఇన్సూరెన్స్ పేపర్స్ ఎక్కడ ఉన్నాయని అడిగాడు.

దానికి శేఖరం, బెడ్‌మీద నుండి లేచి కూర్చుని...

కార్ తాళం ఇచ్చి ఇన్సూరెన్స్ పేపర్స్ కార్ డేష్‌బోర్డ్‌లోనే ఉన్నాయంటూ చెప్పాడు.

అది చూసిన ఇన్సూరెన్స్ ఏజెంట్ జలగారావ్, గట్టిగా నవ్వి-

"మీరు అబద్ధం చెప్పారు! మీకు ఇన్సూరెన్స్ రాదు"ని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

శేఖరం కూడా తన తప్పు గ్రహించి... నాలుక్క రుచుకుని గమ్మున ఉండిపోయాడు.

"ఇప్పుడు చెప్పు! శేఖరం అబద్ధం చెప్పాడని ఆ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఎలా గ్రహించాడు?... అసలు అతను చెప్పిన అబద్ధం ఏవిటి?..." అడిగాడు తర్కారావ్.

"సింపుల్ సార్! అప్పటి వరకూ నీరసంగా పడుకుని, ఇన్సూరెన్స్ పేపర్స్ అడగ్గానే పైకి లేచి కూర్చోవడంతో, ఈ ఏక్సిడెంట్ అతనే కావాలని క్రియేట్ చేశాడని అనుకునుంటాడు. కరెక్టేనా సర్!" అడిగాడు నమ్మకంగా.

"కాదు తమరి బొంద! శేఖరం తన కారు టైరు పేలి, కారు చెట్టుకు గుద్దుకోవడంతో తను ఎగిరి బైట పడ్డానన్నాడు. తర్వాత అక్కడున్న వారు వెంటనే అతన్ని హాస్పిటల్ లో జాయిన్ చేశారని చెప్పాడు. కానీ తన కార్ తాళం అతనితో ఎలా ఉంది? ఎగిరి పడేప్పుడు కార్ తాళం తీయడం కుదరదు కదా?... అలా అతను చెప్పింది అబద్ధం అని ఇన్సూరెన్స్ ఏజెంట్ జలగారావ్ కనిపెట్టాడు. అదీ జరిగింది!... నువ్వు చెప్పలేక పోయావు కనుక... ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా?..." అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్లిపోయాడు సుబ్బారావ్.


# నెల నెలా నవ్వుల వెన్నెల




**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.

ఈ నెల అంశం- **బేరాలు- ది బార్గైన్!**

















లాస్ వచ్చినసరే,
ఆవిడ చెప్పిన రేటుకి ఇవ్వేగానీ వదిలిపెట్టదు!!
ప్రదరాజ


మొదట్లో కరోనా, ఆ తరువాత ఆర్థికమాంద్యం, ఇప్పుడేమో ఎన్నికలు దగ్గర పడుతున్నాయి! ఇకేం బేరాలు చేస్తాం.... ఎంత అందితే అంత దోచుకోవాలి!!
సుధాకర్


ఏంటీ... వంకాయలు యాభై రూపాయలకిలోనా..... పది రూపాయలకిలో ఇయ్యి...
ఏవండోయ్... ఇంతమంచి నెక్లెస్ అయిదు లక్షలంటే బేరమాడకుండా కొనేసా......
Rogarudu


హమ్మయ్య... బేరం తెగలేదు కాబట్టి ఈపూటకి బతికిపోయాం మావా..!
సంత


ఆగండమ్మా!.. ఆగండి!.. అది షాపు పేరు మాత్రమే!!...
100 శాతం తగ్గింపు
madisetty..


బేరమాడకుండా ఏ పార్టీ లోకి జంప్ చెయ్యకండి ...
MLA
TR బాబు


దేనికి వందా? తగ్గించండి!!
బేరం లేదు
నిశ్శబ్దం
అన్నిరకాల బోర్డులు అమ్మబడును
Sitaram...


చాలు లేమ్మా! 'ఇప్ప బేరం'.. ప్రతీపండూ తియ్యగా ఉంటే! పుల్లగా ఉంటే! చెక్ చూస్తే ఎలా?




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక... సుబ్బారావు. అప్పన్నలు పోలీస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళతారు. గోల్కొండ కోట దగ్గర్నుంచి ఒక పొట్టి వ్యక్తి వీళ్ళను వెంబడిస్తుంటాడు. సుబ్బారావు, అప్పన్నలు ఒక పార్టీకి వెళతారు. అక్కడోహత్య జరిగి, ఒక నక్లెస్ దొంగిలించబుతుంది... పోలీసులు ఎన్‌క్వైరీ చేస్తుంటారు.

**(గత సంచిక తరువాయి)**

"మరి ఉత్తరంలో అలా ఎందుకు రాసావ్?"

**"అంటే... అదీ...మరీ...అదీ..."**

**"నసగకు. నేను చెప్పనా? నిజాం ఇచ్చిన విందులో పోయిన హారం 56 వజ్రాలున్న హారం. ఆ విషయం నీకు తెలుసు. అలాగే, నువ్వు చెప్పినట్లు... అప్పన్న, ఎవరో నల్లదుస్తుల వ్యక్తికి ఏదో హారం ఇచ్చాడని కాసేపు నమ్ముదాం. ఆ హారం, నిజాం బంధువు గారి 56 వజ్రాల హారం ఒకటే అని నువ్వు నమ్మావు. అవునా?"**

**"........."**

**"కమాన్! టెల్ మీ..మిస్టర్ సుబ్బారావ్!"**

**"........"**

"నిజాం బంధువు గారి హారాన్ని కొట్టేసిన వ్యక్తి, మన బ్రిటీష్ ప్రభుత్వంలో ట్రాన్స్‌లేటర్‌గా పని చేస్తున్న ఓ వ్యక్తి అని నిజాం సైన్యం, అతడిని అరెస్ట్ చేసింది. ఇప్పుడతడు, మా కస్టడీలో ఉన్నాడు. విచారిస్తున్నాం... అసలు అతనికి, ఈ అప్పన్నకు ఏమాత్రం స్నేహం కానీ, బంధుత్వం కానీ లేదు. అదీ కను క్కున్నాం... అప్పన్నకు ఆ హారంతో కానీ, దొంగతనంతో కానీ సంబంధం ఉన్నట్లు... ఒక్కటంటే ఒక్క ఆధారం లేదు. కేవలం, నీ మాట పట్టుకుని, అతడిని ఎలా అరెస్ట్ చేయ మంటావో నువ్వే చెప్పు!" అన్నాడు నిక్సన్.

"సర్! ఆ హారం, ఈ హారం ఒకటో కాదో నాకు తెలియదు కానీ... అప్పన్న, ఒక వ్యక్తికి హారం ఇవ్వడం మాత్రం నేను చూసాను!" అన్నాడు సుబ్బారావ్.

"చూసావా! నేను ఓ నిమిషం మాట్లాడితే...నువ్వే హారం విషయంలో తడబడుతున్నావు. ఒకవేళ, అప్పన్న పై కేస్ పెట్టి, కోర్ట్‌లో హాజరుపరిస్తే, అప్పుడు ఎదుటి లాయర్ వేసే ప్రశ్నలకు ఏం సమాధానం చెప్తావు?" అడిగాడు నిక్సన్.

"........."

"పోనీ, ఆ నల్ల దుస్తులు వేసుకున్న వ్యక్తిని నువ్వు చూసావా?"

"చీకట్లో మొహం సరిగ్గా కనిపించలేదు సర్!"

"సరిపోయింది...పో! అప్పన్న మీద, ఇంకేం కేసు పెట్టాలయ్యా?"

"........"

"ఆ నల్ల దుస్తులు వేసుకున్న వ్యక్తి ఎంత ఎత్తు ఉంటాడు?"

"అదీ...సరిగ్గా మీ అంత ఎత్తు ఉంటాడు సర్!"

"ఎంత లావు ఉంటాడు?"

"అదీ... సరిగ్గా మీ అంత లావుగా ఉంటాడు సార్!"

"అంటే నీ ఉద్దేశ్యం? నేనే...ఆ నల్లదుస్తుల వ్యక్తి అనా?" సీరియస్‌గా అడిగాడు నిక్సన్.

"కాద్సార్!"

"పోనీ... నీ సంతృప్తికోసం, నీ ముందే అప్పన్నను విచారిస్తాను..." అని నిక్సన్, అటెండర్‌ను పిలిచి, అప్పన్నను పిలుచుకుని రమ్మన్నాడు. అప్పన్న అక్కడికొచ్చి, సెల్యూట్ చేసి నిలబడ్డాడు.


"అప్పన్న! నిజం చెప్పు! నిన్న రాత్రి ఎవరో నల్ల దుస్తులు వేసుకున్న వ్యక్తికి, 56 వజ్రాలున్న, నిజాం బంధువు హారాన్ని ఇచ్చావని, సుబ్బారావు అంటున్నాడు. నిజమా కాదా?"

"సగం నిజం సర్!" అన్నాడు అప్పన్న.

"అంటే?"

"నల్లదుస్తులు వేసుకొన్న వ్యక్తికి... నేను ఒక హారం ఇచ్చిన మాట నిజం సర్. కానీ, నిజాం విందులో పోయిందని చెబుతున్న హారానికి...ఈ హారానికి అసలు సంబంధమే లేద్సార్!" అన్నాడు అప్పన్న.






సుబ్బారావు, అప్పన్న వంక ఆశ్చర్యంగా చూసాడు.

"అయితే... నీ దగ్గరున్న హారం ఏంటి?" అడిగాడు నిక్సన్.

"అది గిల్టు నగ సర్! నా మొహానికి, వజ్రాల హారం ఎక్కడి నుండి వస్తుంది చెప్పండి?"

"అది... ఎవరికి ఇచ్చావ్?... ఎందుకు ఇచ్చావ్?"

"ఇక్కడ నిజాం స్టేట్‌లో, బీరన్న అని నాకు ఒక మిత్రుడు ఉన్నాడు సర్! అతడి చెల్లెలి పెళ్ళి కోసం, నేను మా ఊరి నుండి తెచ్చిన నగ సార్ అది!" అన్నాడు అప్పన్న.

"అయితే, నీ మిత్రుడు అలా రాత్రిపూట, దొంగచాటుగా వచ్చి ఎందుకు తీసుకున్నాడు?" అడిగాడు నిక్సన్.

"రాత్రి పూట వచ్చింది నిజం సార్. బ్రిటీష్ వారి మద్రాస్ ప్రెసిడెన్సీలా ఈ నిజాం రాజ్యం లేదు సార్! హిందువుల ఇళ్ళలో పెళ్ళిళ్ళు జరిగితే, పెళ్ళి పన్ను అని... అక్కడి తహశిల్దారు వసూలు చేస్తాడు సార్. అందుకే, అలా రాత్రిపూట వచ్చాడు సార్. బీరన్న దగ్గర ఆ నగ ఉందని తెలిస్తే, బీరన్నకు పన్ను వేసి ఇబ్బంది పెడతారు సార్. అసలే పేదవాడు." అన్నాడు అప్పన్న.

"కానీ, అది నిజమైన వజ్రాల హారం కాదు కదా? గిల్టు నగ అంటున్నావ్. మరి, పన్ను ఎందుకు విధిస్తారు?"

"అంత తెలివి ఆ ఊరి తహశిల్దారుకు లేదు సార్. చెప్పాను కదా సార్. ఇక్కడ నిజాం ఏలుబడిలో ఉన్న హైదరాబాద్ స్టేట్ పరిస్థితి వేరు! నిరంతరం, ఎలా డబ్బు లాగాలా అని చూస్తుంటారు."

నిక్సన్, సుబ్బారావు వంక చూసాడు.

"నాకైతే నమ్మశక్యంగా లేదు సార్!"అన్నాడు సుబ్బారావు.

"ఇప్పుడేం చేద్దాం అంటావ్ సుబ్బారావ్? అప్పన్నను చితకబాదమంటావా ఏంటి?"

"నా ఉద్దేశ్యం అది కాద్సార్!"

"మరి ఏం చెయ్యాలి సుబ్బారావు?..." అడిగాడు నిక్సన్.

"ఆ బీరన్న అనే మిత్రుడిని... ఆ నగతో సహా రమ్మని చెప్పండి సార్! అది, నిజాం విందులో పోయిన నగా కాదా అని తేల్చండి సార్!" అన్నాడు సుబ్బారావు.

"నేను విచారణ జరిపిస్తాను. ఇక మీరు వెళ్ళండి!" అన్నాడు నిక్సన్.

సుబ్బారావు, అప్పన్న తలలూపి, సెల్యూట్ చేసి అక్కడి నుండి వెళ్ళిపోయారు.

"పద! వాళ్లు ఏం మాట్లాడుకుంటున్నారో విందాం!" అంది ఓ కోతి, రెండవ కోతితో.

"వినాల్సింది అక్కడ కాదు. ఇక్కడ!" అంది రెండవ కోతి.


అప్పన్న, సుబ్బారావు వెళ్ళిపోగానే జాక్సన్, నిక్సన్ గొంతు తగ్గించి ఇంగ్లీష్‌లో మాట్లాడుకో సాగారు.

"ఈ సుబ్బారావు అసలు వదలడం లేదే!" అన్నాడు నిక్సన్.

"అవును సార్! అయితే, మీరు చాలా బాగా అడిగారు సార్ సుబ్బారావుకు, నా మీద నమ్మకం కలగలేదు గానీ, మీ మీద నమ్మకం వచ్చినట్లే అనిపించింది!" అన్నాడు జాక్సన్.

"అందుకే కదా! అప్పన్నను పిలిచి, సుబ్బారావు ముందే, ఆ స్థాయిలో ప్రశ్నలు వేసాను!" అన్నాడు నిక్సన్.

సమర్పించు కార్టూన్



"ఇంతకూ, బీరన్న అనే వాడికి కబురుపెట్టాలా?" అడిగాడు జాక్సన్ నవ్వుతూ.

"హహహ... లేని బీరన్న ను ఎలా తెస్తావోయ్! ఆ వజ్రాల హారాన్ని అప్పన్న నుండి తీసుకున్న గంగయ్య, మనకు జాగ్రత్తగా అప్పగిస్తాడు!" అన్నాడు నిక్సన్.

ఆ తర్వాత ఇద్దరు లేచి వెళ్ళిపోయారు.

"అమ్మ తెల్లోళ్లారా!" అంది ఓ కోతి.

"ఏమయ్యింది?"అడిగింది రెండవ కోతి.

"విన్నావు కదా!"

"విన్నాను కానీ అర్థం కాలేదు... వాళ్ళు, ఇంగ్లీష్‌లో మాట్లాడుకుని చచ్చారు కదా! నాకా ఆ ఇంగ్లీష్ రాదాయే! నువ్వంటే, కొన్ని రోజులు సర్కస్‌లో పని చేసి వచ్చావు... ఇంతకు, విషయం ఏంటి?" అంది రెండవ కోతి.

"తెల్లోడిని...చస్తే నమ్మకూడదు!" అంది మొదటి కోతి.

ఓ పక్క బ్రిటీష్ వారు, మరో పక్క నిజాం, ఇంకో పక్క మద్రాస్ ప్రెసిడెన్సీ కింద ఉన్న ఆంధ్ర ప్రాంతం వారు, మరో పక్క హైదరాబాద్ స్టేట్‌లో భాగంగా ఉన్న తెలంగాణ ప్రాంతం వారు, ఇంతకూ ఆ 56 వజ్రాలున్న హారం ఏం అయ్యిందో ఆ రెండు కోతులకూ అర్థం కాలేదు. (ఆ హారానికి, ఇందూ-చందు పెళ్ళికి ఉన్న సంబంధం, ఇందు పై సుబ్బు పగకు కారణం, ఇలా ఎన్నో విషయాలు... 'ఇందూ-చందు' చదువుతున్న పాఠకులకు మాత్రం త్వరలో ఒక్కో ముడి విడిపోయి, విషయం తెలుస్తుందన్న విషయం ప్రస్తుతం మాత్రం...నాకు మాత్రమే తెలుసు! - రచయిత).

అప్పన్న చెప్పింది అబద్ధం అని సుబ్బారావు సిక్త్ సెన్స్ చెబుతోంది.

అప్పన్న చెప్పింది, సుబ్బారావు నమ్మడని... నిక్సన్‌కు, జాక్సన్‌కు వాళ్ళ కామన్ సెన్స్ చెబుతోంది.


ఐతే...ఆ వజ్రాల హారపు దొంగతనం లో నిక్సన్ కూడా ఉన్నాడన్నది, సుబ్బరావు కు ఇంకా అర్థం కాకపోవడం..అతని దురదృష్టం. కాలం వేగంగా పరుగెత్తుతోంది. **(సశేషం)**

## హాస్య బ్రహ్మలు

ప్రభాకర్ అంతోటి




### రాజబాబు



**రా**జబాబు తెలుగు వెండి తెరపై నవ్వుల రారాజు. ఈ శతాబ్దపు గొప్ప హాస్య నటుడిగా గుర్తింపు పొందారు. అసలు పేరు-పుణ్యమూర్తుల అప్పలరాజు. ఈయన నర్సాపురంలో 1937 అక్టోబరు 20న జన్మించారు. తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసారు. సినిమాల్లో నటిం చాలనే కోరికతో మద్రాసు వెళ్ళారు. అవకాశాలు రాకపోవడంతో దర్శకుడు అడ్డాల నారాయణరావు పిల్లలకు ప్రైవేటు చెప్పేవారు. అప్పుడు అడ్డాల నారాయణరావు రూపొందిస్తున్న 'సమాజం' చిత్రంలో ఓ పాత్ర రాజబాబుని వరించింది. ఆ సినిమాతో హాస్యనటుడిగా మంచి గుర్తింపు వచ్చింది. తర్వాత్తర్వాత చాలా అవకాశాలను అందిపుచ్చుకొని, స్టార్ కమెడియన్‌గా ఎదిగారు.

తాతా మనవడు, పిచ్చోడిపెళ్లి, తిరుపతి, ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు- లాంటి చిత్రాల్లో కథానాయకుడుగా నటించారు. రాజబాబు నిజ జీవితంలో గొప్ప తాత్వికుడు. వరసగా 7సార్లు ఫిలింఫేర్ అవార్డులు పొందిన మొట్టమొదటి హాస్యనటుడు- రాజబాబు. ఆయన లేకపోయినా... ఆయన పండించిన నవ్వులు మనల్ని ఎప్పటికీ అలరిస్తూనే ఉంటాయి.






సృష్టిలో నవ్వే లక్షణం ఒక్క మనిషికే ఉంది !

విచారించడానికి సవాలక్ష కారణాలు ఉంటాయి!

ఆ సవాలక్ష కారణాలని మరుగున పడేయడానికే

## హాస్యానందం

చందాదారులుగా చేరండి...

నవ్వే లక్షణాన్ని మీ స్వంతం చేసుకోండి!

| సంవత్సర చందా- రూ 300/-లు | రెండేళ్ళ చందా- రూ 500/-లు |
|---|---|

**జీవితచందా- రూ 5000/-**

మీ చందాని ఈ కింది నెంబరుకు
గూగుల్ పే / ఫోన్‌పే ద్వారా
పంపవచ్చును.
నెం: 9849630637



**జీవిత చందాదారులకు ఆఫర్లు:**


- ✦ వీరికి పత్రిక ప్రతినెలా పత్రిక రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.
- ✦ సంవత్సరంలో ఒక నెల వీరి కోరిక మేరకు 'శుభాకాంక్షలు' ప్రకటన ప్రచురిస్తాం!

గత ఇరవై
సంవత్సరాలుగా
ఇంటిల్లిపాదినీ
నవ్వించే పని పెట్టుకున్న
ఏకైక తెలుగు
హాస్య మాస పత్రిక

వెల కట్టలేని
మీ ఆనందానికి
నెలకి
20 రూపాయలు
ఓ లెక్కేనంటారా?

మరిన్ని వివరాలకు
9 8 4 9 6 3 0 6 3 7
నెంబర్‌కు
సంప్రదించండి!

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

Hasyanandam July-2023. RNI No. APTEL 08387/01/1/2003-TC



రండి! దర్శించండి!! తరించండి!!!

# శ్రీ అష్టాదశ శక్తిపీఠ సహిత శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం

**కీ॥శే॥ శ్రీ గట్టు రాం రాజేశం గుప్తగారి సత్సంకల్పముతో...**

గౌ॥ శ్రీమాన్ కె.వి.రమణాచారి IAS, Retd గారి పర్యవేక్షణలో...

## ఆనంద నిలయం ఆవరణలో
## గ్రా॥ కొండపాక. జి॥ సిద్ధిపేట

అమ్మవారి అనంతరూపాలలో అష్టాదశ శక్తి స్వరూపాలు అత్యంత శక్తివంతమైన రూపాలు. ఒక్కో రూపం ఒక్కోరకంగా ప్రభావవంతమైనది. అమ్మవారి ఆవిర్భావంతో, మన భారతావని పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుచున్నది. అంతటి గొప్ప మహిమాన్విత శక్తిపీఠ క్షేత్రంగా భారతదేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిపేట జిల్లాలోని కొండపాక గ్రామంలో ఆగమశాస్త్ర విధానంలో వాస్తురీత్యా చక్కని శిల్పసంపదతో నాణ్యత గల నిర్మాణముతో శ్రీశ్రీశ్రీ పుష్పగిరి పీఠాధీశ్వరుల.... ఆశీరనుగ్రహ నిర్వహణలో త్యాగధనుల విరాళములతో ఒక అద్భుతమైన అష్టాదశ శక్తి క్షేత్రంగా శాస్త్రీయ విధానంగా అతి త్వరలో వైభవోపేతంగా ప్రతిష్ఠింపబడుతున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాం. ఇంకా నిర్మాణంగా నున్న, రాజగోపురం, ధ్యాన మండపం, యజ్ఞశాల, వంటశాల, అర్చకుల గృహసముదాయం, భక్తులకు నివాస వసతి గృహసముదాయం అనేక హంగులతో సొబగులతో నిర్మించుటకు సంకల్పించినాం. ఇంతటి గొప్ప విశిష్ఠత గల వైభవోపేతమైన **ఈ శాస్త్రీయ అష్టాదశ శక్తిపీఠ రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి భక్తులు, దాతలు యధామతిగా యధారీతిన తమ తమ శక్త్యానుసారంగా తను, మన, ధన, సేవా సహకారాలందించి ఈ పవిత్ర పుణ్యకార్యక్రమంలో యధోచితంగా పాల్గొనగలరని సకల భక్తజనావళిని సాదరపూర్వకంగా ఆశిస్తూ ఆహ్వానిస్తున్నాం.**

**ఆలయ ట్రస్టు సభ్యులుగా చేరడానికి రూ.3,00,000 విరాళం అందించి**
**శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కండి!**

ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాలకు ఇన్‌కంటాక్స్ 80-జి సెక్షన్ ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది.

**Provisional Approval Number AAHTA 8091JF20206**

Ashtadasha Shakthi Peetha Sahitha Ramalingeswara Swamy Charitable Trust,
A/C.No-39153802660, IFSC-SBIN005881, Branch: SBI, ADB, Siddipet

వివరాలకు సంప్రదించండి:

శ్రీ అయిత నాగరాజు-9583599999, శ్రీ పెద్ది వైకుంఠం-9440003943, శ్రీ గట్టు రవీందర్-9848504656